http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 27 డిసెంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## ఇకపై బెనిఫిట్ షోలు
# ఉండవు

- సినీ ప్రముఖులకు తేల్చి చెప్పిన సీఎం
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీలో సినీ ప్రముఖులు
- సుమారు 50 మందికి పైగా సినీ ప్రముఖులు సమావేశం
- చిత్ర పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై చర్చ
- అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం
- శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

2







## ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్‌ను పంపించేందుకు ఆప్ ప్రయత్నాలు..!

- అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు
- ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది

## రేవంత్ దూకుడు
# ఎందుకో?



- చంద్రబాబు నాయుడు స్కూల్ నుంచి వచ్చిన వారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- స్కూల్ ఒక్కటే అయినా సిలబస్ మాత్రం వేరుగానే ఉంది.
- ఇప్పటికీ తన గురువు చంద్రబాబు అని రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి ఏ మాత్రం వెనుకాడరు
- అలాగని రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టరనుకోండి
- ఓటు బ్యాంకు ఉన్న వారు, సామాజికవర్గం కోణంలోనూ చూసి ఆయన ఆచి తూచి ప్రతి అడుగు వేస్తారు
- ఎందుకంటే చంద్రబాబు నాయుడు ప్రత్యర్థిని అరెస్ట్ చేయాలంటే ఎంతో ఆలోచిస్తారు
- అన్ని రకాలుగా రాజకీయంగా అంచనాలు వేసుకుంటారు.

హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కూల్ నుంచి వచ్చిన వారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలుగుదేశం పార్టీలోనే ఆయన శాసనసభ్యుడిగా ఎన్నికయ్యే ఛాన్స్ లభించింది. ఇప్పటికీ తన గురువు చంద్రబాబు అని రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి ఏ మాత్రం వెనుకాడరు. అలాగని రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టరనుకోండి. అది వేరే విషయం. అయితే చంద్రబాబు నుంచి రాజకీయాలను రేవంత్ రెడ్డి నేర్చుకోనట్లుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. టీడీపీ, కాంగ్రెస్ కార్యకర్తలే ఈ రకమైన కామెంట్స్ చేస్తున్నారు. చంద్రబాబు వద్ద రాజకీయ శిష్యరికం చేసిన వారైతే ఇలా వ్యవహరించరన్న వ్యాఖ్యలు నెట్టింట - మిగతా3లో



## తెలంగాణలో తగ్గిపోతున్న
# అడవుల విస్తీర్ణం

- అంతా పలుచబడి పోయాయి ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్
- రాష్ట్రంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కేవలం 454 చదరపు కిలోమీటర్లలోనే పాతవిగా పరిగణించే చెట్లున్నాయి.
- తెలంగాణలో 2021-23 మధ్యకాలంలో 100.42 చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం తగ్గింది
- ఇదే నిజం అంటోంది కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ

హైదరాబాద్

తెలంగాణ అడవులు గత కొన్నేళ్లుగా బాగా పెరగడం లేదు. థిక్ ఫారెస్ట్ అన్నది లేదు. అంతా పలుచబడి పోయాయి. ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2023 ప్రకారం, రాష్ట్రంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కేవలం 454 చదరపు కిలోమీటర్లలోనే పాతవిగా పరిగణించే చెట్లున్నాయి. వన్యప్రాణి అభయారణ్యాలు, - మిగతా3లో



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

- తీవ్ర అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ లో చేరిన మన్మోహన్ సింగ్
- ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స
- పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచిన కాంగ్రెస్ సీనియర్ నేత

## గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేత



హైదరాబాద్

గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై హైకోర్టును గ్రూప్-1 అభ్యర్థులు ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై ఈరోజు (గురువారం) హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇప్పటికే గ్రూప్-1 పరీక్షలు పూర్తి అయ్యాయి. దీంతో రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. - మిగతా3లో

## నిబంధనల
# రైతు భరోసా!



- ఆదాయపు పన్ను చెల్లించే వారు, ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ప్రజా ప్రతినిధులకు.. ఈ పథకం వర్తించకుండా ప్రభుత్వం చర్యలు
- ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం తరహాలో.. ఈ పథకాన్ని సైతం అమలు చేయ్యాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయిస్తున్నట్లు సమాచారం.
- ఖరీఫ్, రబీ సీజన్‌లకు ఎకరానికి రూ. 5000 చొప్పున రెండు సీజన్లకు కలిపి రూ. 10,000 పెట్టుబడిగా ఇవ్వనుంది.
- ఇక సాగు భూములు కచ్చితంగా గుర్తించేందుకు శాటిలైట్ ఇన్ఫర్మేషన్ వినియోగంపై సైతం ప్రభుత్వం దృష్టి

రాష్ట్రంలోని రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని తీసుకు వచ్చింది. రైతు బంధు పథకాన్ని ఏడెకరాల వరకు పరిమితి విధించింది. అయితే అదాయపు పన్ను చెల్లించే వారు, ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ప్రజా ప్రతినిధులకు.. ఈ పథకం వర్తించకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం రైతు భరోసా మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం తరహాలో.. ఈ పథకాన్ని సైతం అమలు చేయ్యాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా కుటుంబంలో ఎంతమంది పేరిట భూమి ఉన్నా.. అందరిని ఒకే లెక్క కట్టి కుటుంబాన్ని ఓ - మిగతా3లో

## అస్వస్థతకు గురైన సోనియా గాంధీ

- అస్వస్థతకు గురైన కాంగ్రెస్ మాజీ అధినేత్రి
- కర్ణాటకలోని బెళగావిలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు
- తల్లి వెంటే ఉన్న ప్రియాంక గాంధీ



# ఇకపై బెనిఫిట్ షోలు ఉండవు

**హైదరాబాద్ :** సంధ్యా థియేటర్ ఘటన అటు సినీ పరిశ్రమలో తీవ్ర కలకలం రేపింది. ముఖ్యంగా అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్ లో వచ్చిన 'పుష్ప 2' సినిమాకు సంబంధించి డిసెంబర్ 4వ తేదీన బెనిఫిట్ షో వేశారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లో ఉన్న సంధ్యా థియేటర్ కి అల్లు అర్జున్ ఫ్యామిలీతో సహా రావడంతో.. అక్కడ తొక్కిస లాట జరిగింది. ఈ తొక్కిసలాటలో రేవతి మరణించగా.. ఆమె కొడుకు శ్రీ తేజ ప్రస్తుతం హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ విషయంపై సీరియస్ అయిన తెలంగాణ సర్కార్, ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని, టికెట్ ధరల పెంపు ఉండదని, షాకింగ్ కామెంట్లు చేశారు. దీంతో సినీ సెలబ్రిటీలు, దర్శకులు, నిర్మాతలు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి తమ సమస్యను వెల్లబుచ్చుకోవడానికి సినీ పెద్దలంతా బయలుదేరిన విషయం తెలిసిందే.

ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి సినీ ప్రముఖులకు తేల్చి చెప్పారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంటుందన్నారు. అభిమానుల్ని కంట్రోల్? చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలన్నారు.

ఆలయ పర్యటకం, ఎకో టూరిజంను ప్రచారం చేయాలని ఆదేశించారు. ఇన్వెస్ట్ మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలని కోరారు. ఇకపై బౌన్సర్లపై సీరియస్‌గా ఉంటామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంగా ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సినీ ప్రముఖులు సీఎంతో సమావేశమయ్యారు.

సినీ పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం : సినీ పరిశ్రమలో సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. టికెట్ ధరలు, బెనిఫిట్ షోలపై చర్చించి నిర్ణయించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలాగే సినీ పరిశ్రమ సమస్యలపై చర్చించి నిర్ణయించాలన్నారు. సినీ పరిశ్రమ తరఫున సీఎంకు తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి వినతి పత్రం అందించింది.

మీడియాతో మాట్లాడిన ఎఫ్‌డీసీ ఛైర్మన్‌దిల్ రాజు : హైదరాబాద్‌ను సినీ పరిశ్రమకు అంతర్జాతీయ హబ్‌గా చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, సినీ పరిశ్రమకు మధ్య గ్యాప్ ఉందనే అపోహలున్నాయన్నారు. సినీ పరిశ్రమ అంశాలను తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తెచ్చామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమను ప్రపంచవ్యాప్తంగా చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలుగు సినీ పరిశ్రమ అంశాలను మరోసారి భేటీలో చర్చిస్తామన్నారు. టికెట్ ధరలు, బెనిఫిట్ షోలు అనేవి



చిన్న విషయాలని దిల్ రాజు పేర్కొన్నారు. ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో సీఎంతో భేటీ జరిగిందన్నారు.

తెలుగు సినిమాలకు జాతీయ స్థాయిలో స్పందన వస్తోందని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. తెలుగు సినిమాను ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి చెప్పారని వివరించారు. సినీ పరిశ్రమ, ప్రభుత్వం కలిసి పని చేయాలని రేవంత్? రెడ్డి చెప్పారన్నారు. హైదరాబాద్‌లో హాలీవుడ్ చిత్రీకరణలు జరిగేందుకు సలహాలు కోరారన్నారు. చిత్రీకరణలకు ప్రభుత్వం తరఫున చేయాల్సిన ఏర్పాట్ల గురించి అడిగారని దిల్ రాజు చెప్పారు. ఎఫ్‌డీసీలో చర్చించి తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు ఇస్తామని దిల్ రాజు వెల్లడించారు.

**సీఎంతో మాట్లాడిన సినీ ప్రముఖులు :**

హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలి : ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదిగిందని సీఎంతో సినీ హీరో నాగార్జున తెలిపారు. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేది మా కోరిక అని చెప్పారు. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలన్నారు. సీఎంతో దర్శకుడు త్రివిక్రమ్ మాట్లాడుతూ.. మర్రి చిన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని గుర్తు చేశారు.

**అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ జరగాలి**

అందరూ సీఎంలు సినీ పరిశ్రమను బాగానే చూసుకున్నారని దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సినీ పరిశ్రమను బాగా చూసుకుంటోందన్నారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించాలని కోరుతున్నామని రాఘవేంద్రరావు సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా దిల్ రాజును నిర్మించడంపై సినీ పరిశ్రమ హర్షం వ్యక్తం చేస్తోందని సీఎంతో తెలిపారు.

**సంధ్య థియేటర్ ఘటన మమ్మల్ని బాధించింది.**

సినిమా రిలీజ్‌లో కాంపిటిషన్ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమా రిలీజ్ ఉండడం వల్ల..ప్రమోషన్‌ను విస్తృతంగా చేస్తున్నాం..ఇక చివరిగా బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాలని తమ ప్రతిపాదనను సీఎం ముందు పెట్టగా సీఎం తన నిర్ణయాన్ని ఇలా వివరించారు.

సీఎం రేవంత్ రెడ్డి ఏమన్నారంటే..

బెనిఫిట్ షో విషయంలో జరిగిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని.. బెనిఫిట్ షోల విషయంలో తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోబోమని స్పష్టం చేశారు. అంతేకాదు అసెంబ్లీ సాక్షిగా చెప్పిన దానికే కట్టుబడి ఉంటామని, బెనిఫిట్ షోలు ఉండవని ఇండస్ట్రీ పెద్దలకు సీఎం తేల్చిచెప్పారు.

**శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు**

నీ ప్రముఖుల భేటీ అయిన సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. టాలీవుడ్‌కి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. సంధ్య థియేటర్ ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్లనే ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందన్నారు. అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామన్న రేవంత్ ఇకపై బెనిఫిట్ షోలు ఉండబోమని తేల్చి చెప్పారు. శాంతిభద్రతల విషయంలో రాజీ లేదన్న సీఎం రేవంత్.. ఇకపై బౌన్సర్లపై సీరియస్‌గా ఉంటామన్నారు. తమది ప్రజా ప్రభుత్వం అంటున్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. సినీ పరిశ్రమలో రాజకీయ జోక్యం ఉండొద్దన్నారు. తెలంగాణ రైజింగ్‌లో బిజినెస్ మోడల్‌ని తీసుకెళ్దామన్నారు భట్టిప్రజల భద్రత తమకు అత్యంత ముఖ్యం అంటున్నారు డీజీపీ జితేందర్. షోలు నిర్వహించేప్పుడు ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలంటున్నారు. ముందస్తుగా అనుమతులు తీసుకోవచ్చు, అయితే అందులో ఉన్న షరతులు కూడా పాటించాలన్నారు. బౌన్సర్ల ప్రవర్తనపై తీవ్రమైన ఆందోళన ఉందన్న డీజీపీ బౌన్సర్లు సహకరించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు అంటూ డీజీపీ హెచ్చరించారు. అలాగే ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉందన్నారు దగ్గుబాటి సురేష్‌బాబు. హైదరాబాద్‌ను ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్ చేయాలనేది డ్రీమ్ అన్నారు. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్‌గా ఉండాలన్నారు సురేష్‌బాబు. మర్రిచెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కి వచ్చిందన్నారు త్రివిక్రమ్. అదేవిధంగా ప్రభుత్వాన్ని కలిసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పారు అల్లు అరవింద్. సంధ్య థియేటర్ లాంటి ఘటనలు పునరావృతంకాకుండా చూస్తామన్నారు. తెలుగు నిర్మాతలకు ఈరోజు శుభదినమన్నారు. హైదరాబాద్ వరల్డ్ షూటింగ్ డెస్టినేషన్ కావడానికి ప్రభుత్వానికి సహకరిస్తామన్నారు అల్లు అరవింద్. ఎలక్షన్ రిజల్ట్ లాగే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుందన్నారు మురళీమోహన్. సంధ్య థియేటర్ ఘటన మమ్మల్ని బాధించిందన్నారు. సినిమా రిలీజ్‌లో కాంపిటిషన్ వల్లే ప్రమోషన్ కీలకంగా మారిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సినిమాలు విడుదలవుతున్నాయి, ప్రమోషన్‌ను విస్తృతంగా చేస్తున్నామన్నారు. అందరు సీఎంలు ఇండస్ట్రీని బాగా చూసుకున్నారన్నారు రాఘవేంద్రరావు. రేవంత్ సర్కార్ కూడా ఇండస్ట్రీని బాగా చూసుకుంటోందన్నారు. గతంలో చిల్డ్రన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను చంద్రబాబు హైదరాబాద్‌లో నిర్వహించారని.. ఇప్పుడు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో పెట్టాలని కోరుతున్నామన్నారు రాఘవేంద్రరావు. యూనివర్సల్ లెవెల్‌లో స్టూడియో సెటప్ ఉండాలన్నారు సీఎంతో సమావేశంలో నాగార్జున. హైదరాబాద్ వరల్డ్ సినిమా క్యాపిటల్ కావాలన్నారు. ప్రభుత్వం క్యాపిటల్ ఇన్‌సెంటివ్‌లు ఇస్తే సినీ పరిశ్రమ గ్లోబల్ స్థాయికి ఎదుగుతుందన్నారు నాగార్జున. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌తో సినీ ప్రముఖులు భేటీ అయ్యారు. మొత్తం 46 మంది టాలీవుడ్ ప్రముఖులు ఈ భేటీకి హాజరయ్యారు. 21 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు, హోంశాఖ సెక్రటరీ రవిగుప్తా, డీజీపీ జితేందర్ ఈ భేటీలో పాల్గొన్నారు.

# పొగమంచు ఎఫెక్ట్.. 15కుపైగా రైళ్లు ఆలస్యం

దేశ రాజధాని ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో గురువారం దట్టమైన పొగమంచు కమ్ముకుంది. దీంతో దేశవ్యాప్తంగా ఢిల్లీకి వచ్చే 18 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీకి వచ్చే ట్రైన్స్ ఆలస్యం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ నుంచి మళ్లీ ప్రయాణించే రైళ్లు కూడా ఆలస్యం కానున్నాయి. ప్రధానంగా ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో పొగమంచు తీవ్రంగా కనిపించింది. ఇది రైల్వే ప్రయాణాలను ప్రభావితం చేసింది. రైల్వే పట్టాలు కనబడకపోవడం, దృష్టి పరిమితి కారణంగా రైళ్ల వేగాన్ని తగ్గించడం వంటి సమస్యలకు దారి తీసింది.

**ప్రయాణికుల ఇబ్బంది**

ఈ పొగమంచు కారణంగా అనేక రైళ్ల రాకపోకలు ఆలస్యం అవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సాధారణంగా డిసెంబర్ చివరి వారంలో పొగమంచు మరింత తీవ్రం అయ్యింది. కానీ ఈ రోజు అది మరింత వేగంగా విస్తరించింది. ఉదయం 5 గంటలకు పొగమంచు గరిష్ట స్థాయికి చేరుకుంది. దాంతో రైళ్ల రాకపోకలు, ప్రత్యేకంగా ఢిల్లీ, పట్నా, లక్నో, వర్ణాసి, అహ్మదాబాద్, ముంబై వంటి ప్రధాన నగరాలకు వెళ్లే ట్రైన్లు ఆలస్యం అయ్యాయి. భారీ పొగమంచు కారణంగా రైల్వే అధికారులు ట్రైన్ సర్వీసులను సురక్షితంగా నిర్వహించడానికి సిగ్నల్ వ్యవస్థను మరింత క్రమబద్ధీకరించాల్సి వస్తుంది.

**హెల్ప్‌లైన్ నంబర్లు**

జాతీయ రైల్వే భద్రతా బృందాలు ఈ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. పలు రైళ్లను గడువు సమయం పెంచి, జాగ్రత్తగా నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ప్రయాణికులు, ట్రైన్ ఆలస్యం గురించి ముందస్తు సమాచారం పొందటానికి రైల్వే అధికారిక వెబ్‌సైట్‌లు, ప్రత్యేక అప్లికేషన్లు,



హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించాలని అధికారులు సూచించారు. ప్రయాణీకుల భద్రత కోసం కొన్ని రైళ్లను రద్దు చేయడానికి కూడా నిర్ణయాలు తీసుకుంటున్నారు. పొగమంచు కారణంగా రైళ్ల ఆలస్యాలు కొనసాగుతాయని, సాధారణ పరిస్థితులకు తిరిగి వచ్చేందుకు కొంత సమయం పడుతుందని అధికారులు అన్నారు.

**ఢిల్లీకి ఆలస్యం అయిన రైళ్ల జాబితా ఇదే**

ఈ క్రమంలో ఉదయం 7:07 గంటలకు చేరుకోవాల్సిన అవధ్ అస్సాం ఎక్స్‌ప్రెస్ 4 గంటల 38 నిమిషాలు ఆలస్యంగా నడుస్తోంది తెల్లవారుజామున 4:00 గంటలకు చేరుకోవాల్సిన ఉంచహార్ ఎక్స్‌ప్రెస్ 3 గంటల 49 నిమిషాలు ఆలస్యంగా నడుస్తోంది

ఉదయం 7:20 గంటలకు చేరుకోవాల్సిన విక్రమశిల ఎక్స్‌ప్రెస్ 1 గంట 65 నిమిషాలు ఆలస్యంగా నడుస్తోంది ఉదయం 7:55 గంటలకు చేరుకోవాల్సిన ఎస్ క్రాంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ 1 గంట 23 నిమిషాలు ఆలస్యంగా నడుస్తోంది ఉదయం 8:30 గంటలకు రావాల్సిన శివగంగా ఎక్స్‌ప్రెస్ 1 గంట 10 నిమిషాలు ఆలస్యంగా నడుస్తోంది ఉదయం 6:40 గంటలకు చేరుకోవాల్సిన దురంతో ఎక్స్‌ప్రెస్ 2 గంటల 56 నిమిషాలు ఆలస్యంగా నడుస్తోంది ఉదయం 6:05 గంటలకు రావాల్సిన పూర్వ ఎక్స్‌ప్రెస్ 4 గంటలు ఆలస్యంగా నడుస్తోంది ఉదయం 7:07 గంటలకు రావాల్సిన అవధ్ అస్సాం ఎక్స్‌ప్రెస్ 4 గంటల 38 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది

ఉదయం 9:10 గంటలకు రావాల్సిన గోడాన్ ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ 1 గంట 10 నిమిషాలు ఆలస్యంగా వచ్చింది

ఉదయం 9:45 గంటలకు రావాల్సిన న్యూ ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ 1 గంట 5 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది

తెల్లవారుజామున 4:45 గంటలకు రావాల్సిన సద్భావన ఎక్స్‌ప్రెస్ 36 నిమిషాలు ఆలస్యమైంది

ఉదయం 7:30 గంటలకు చేరుకోవాల్సిన లక్నో న్యూఢిల్లీ ఏసీ ఎక్స్‌ప్రెస్ 45 నిమిషాలు ఆలస్యంగా వచ్చింది

ఉదయం 6:55 గంటలకు రావాల్సిన లక్నో మెయిల్ 1 గంట 38 నిమిషాలు ఆలస్యమైంది


ఉదయం 7:40 గంటలకు రావాల్సిన సప్త్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ 45 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది

ఉదయం 7:55కి చేరుకోవాల్సిన సుహెల్‌దేవ్ సూపర్‌ఫాస్ట్ 39 నిమిషాలు ఆలస్యమైంది

దీంత్తోపాటు ఉదయం 6:30 గంటలకు రావాల్సిన పద్మావత్ ఎక్స్‌ప్రెస్ 3 గంటల 11 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది. ఉదయం 9:10 గంటలకు రావాల్సిన సత్యాగ్రహ ఎక్స్‌ప్రెస్ 1 గంట 58 నిమిషాలు ఆలస్యంగా వచ్చింది. ఉదయం 7:40 గంటలకు రావాల్సిన ఎంపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ 33 నిమిషాలు ఆలస్యమైంది. ఉదయం 7:15 గంటలకు చేరుకోవాల్సిన దుర్గ్ %బామీవీ రాఖీ% 2 గంటల 3 నిమిషాలు ఆలస్యమైంది.

## నడిరోడ్డుపై మంటల్లో చిక్కుకున్న రూ.కోట్లు ఖరీదైన లాంబోర్గినీ కారు

మహారాష్ట్ర ముంబైలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కోస్టల్ రోడ్‌లో కోట్ల ఖరీదైన లగ్జరీ లాంబోర్గినీ కారు మంటల్లో చిక్కుకుంది బుధవారం రాత్రి 10:20 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని దాదాపు 45 నిమిషాలు శ్రమించి మంటలను ఆర్పివేశారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. గుజరాత్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఆరెంజ్ కలర్ కారు క్యాబిన్‌లో మంటలు వస్తున్న వీడియోను వ్యాపార దిగ్గజం గౌతమ్ సింఘానియా ఎక్స్ వేదికగా షేర్



చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. ఈ కారు ఖరీదు రూ.9 కోట్లు అని సమాచారం.

## ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్‌ను పంపించేందుకు ఆప్ ప్రయత్నాలు..!



ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్ ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది.

సెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ (%ఘీఎఘ్ఘ ధ్రుఅవతీయవవ%) నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

## అస్వస్థతకు గురైన సోనియా గాంధీ



కాంగ్రెస్ పార్టీ మాజీ అధినేత్రి, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థత కారణంగా ఆమె కర్ణాటక లోని బెళగావిలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలకు దూరమయ్యారు. 'నవ సత్యాగ్రహ బైఠక్' పేరిట నిర్వహిస్తున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలకు సీడబ్ల్యూసీ సభ్యులతో పాటు, శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, మాజీ సీఎంలు, పార్లమెంటరీ పార్టీ ఆఫీస్ బేరర్లు... ఇలా దాదాపు 200 మంది కాంగ్రెస్ నేతలు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నారు. అయితే, సోనియా అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ప్రియాంక గాంధీ తల్లి వెంటే ఉన్నారు. సోనియా కోలుకుంటే ప్రియాంక కూడా ఈ సమావేశాలకు హాజరవుతారని తెలుస్తోంది. కాగా, రాహుల్ గాంధీ ఈ సమావేశాలకు హాజరయ్యారు.

## ఉత్తరాదిపై మంచు దుప్పటి



చలి తీవ్రతకు ఉత్తర భారతం గజగజ వణికిపోతోంది. జమ్ము కశ్మీర్ హిమాచల్ ప్రదేశ్ ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం (%×వీణ%) తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో ఇవాళ రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ లో చేరిన ఆయన... పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. మన్మోహన్ వయసు 92 సంవత్సరాలు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయిన మన్మోహన్ 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు ప్రధానమంత్రిగా వ్యవహరించి యూపీఏ-1, యూపీఏ-2 ప్రభుత్వాలను నడిపించారు. 13వ భారత ప్రధానిగా వ్యవహరించిన మన్మోహన్ సింగ్... దేశంలోని గొప్ప ఆర్థికవేత్తల్లో ఒకరిగా పేరుపొందారు. దేశంలో అనేక ఆర్థిక సంస్థరణల రూపకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. 1982-85 మధ్య కాలంలో ఆయన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గా వ్యవహరించారు. ప్రధాని పీఠాన్ని అధిష్ఠించిన తొలి హిందూయేతర వ్యక్తి మన్మోహన్ సింగ్. 33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగిన మన్మోహన్ సింగ్... 1998-2004 మధ్య రాజ్యసభలో విపక్ష నేతగా ఉన్నారు. 1991-96 మధ్య పీవీ నరసింహారావు హయాంలో ఆర్థికమంత్రిగా పనిచేశారు. అనేక సంస్కరణలతో (ఎల్.పి.జి) దేశ పురోగతికి బాటలు పరిచారు. 1993, 94లో ఉత్తమ ఆర్థికమంత్రిగా యూరోమనీ అవార్డు అందుకున్నారు. 2010లో ఆయనను వరల్డ్ స్టేట్స్ మన్ అవార్డు వరించింది. మన్మోహన్ యూజీసీ చైర్మన్ గానూ వ్యవహరించారు. ప్రపంచ ప్రఖ్యాత ఫోర్బ్స్ మ్యాగజైన్ అత్యంత శక్తిమంతుల జాబితాలో మన్మోహన్ కు స్థానం లభించడం విశేషం. తన సుదీర్ఘమైన కెరీర్లో ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్ గానూ సేవలు అందించారు. ఆయనకు 1987లో పద్మవిభూషణ్ ప్రదానం చేశారు. 2017లో ఆయన ఇందిరాగాంధీ బహుమతి అందుకున్నారు. మన్మోహన్ సింగ్ దేశ విభజనకు ముందు పాకిస్థాన్ లో 1932 సెప్టెంబరు 26న జన్మించారు. విభజన సమయంలో ఆయన కుటుంబం భారత్ కు వచ్చేసింది. మన్మోహన్ సింగ్ కు భార్య గురుశరణ్ కౌర్, ముగ్గురు కుమార్తెలు (ఉపీందర్, దమన్, అమృత్ సింగ్) ఉన్నారు.

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# నిబంధనల రైతు భరోసా!



-మొదటిపేజీ తరువాయి

యూనిట్‌గా తీసుకొని గరిష్టంగా ఏడెకరాల వరకే రైతుబంధు పరిమితం చేసి.. అంతవరకే రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అందుకోసం ప్రభుత్వం ప్రణాళికలను సైతం సిద్ధం చేస్తోంది. రైతుబంధు పథకం కింద ప్రభుత్వం ఎకరానికి రూ.5 వేల చొప్పున సాగుకు పెట్టుబడి సాయం అందిస్తుంది. రెండు పంటలకు కలిపి.. ఖరీఫ్, రబీ సీజన్‌లకు ఎకరానికి రూ. 5000 చొప్పున రెండు సీజన్లకు కలిపి రూ. 10,000 పెట్టుబడిగా ఇవ్వనుంది. ఈ మొత్తాన్ని రైతులకు చెక్కుల రూపంలో ఇస్తున్నారు.

**తొలుత ఈ పథకం..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అంటే.. ఈ పథకం ప్రారంభం సమయంలో.. 2018-19 సంవత్సరంలో ఎకరానికి రూ. 4 వేల చొప్పున రెండు పంటల కోసం రెండు విడతల్లో ప్రతి రైతుకు రూ.8 వేల చొప్పున ప్రభుత్వం అందజేసింది. అయితే 2019-20 ఆర్థిక సంవత్సరం నాటి నుంచి ఈ పంట పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.4 వేల నుంచి రూ.5 వేలకు పెంచిన విషయం విధితమే.

**రేవంత్ అధికారంలోకి వచ్చిన అనంతరం..**

రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది కొలువు తీరింది. ఈ క్రమంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన రైతు బంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చింది. అలాగే ఈ పథకంలో మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా.. అర్హులైన రైతులకు మాత్రమే ఈ పథకం ద్వారా సాయం అందించాలనే లక్ష్యంతో.. సాగు భూములకు సంబంధించిన సమగ్ర నివేదికలను జిల్లా అధికారుల నుంచి సేకరించాలని ఆదేశించింది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పథకంలో నగదును .. పొడిగింపు భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రోడ్ల రూపంలో దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.

**వారికి ఈ పథకం వర్తించదు..**

ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం సాగు భూములకు మాత్రమే వర్తింప చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలో బీడు భూములు, కొండ ప్రాంతాలు, ఫామ్ హౌస్‌లు ఈ పథకానికి అనర్హమని ప్రకటించింది. ఇక సాగు భూములు కచ్చితంగా గుర్తించేందుకు శాటిలైట్ ఇన్ఫర్మేషన్ వినియోగంపై సైతం ప్రభుత్వం దృష్టి సారించింది. దీంతో సర్వే నెంబర్ల ఆధారంగా భూమి హక్కు దారుల వివరాలను గుర్తిస్తోంది. దాంతో ప్రస్తుత డేటా ప్రకారం.. రాష్ట్రంలోని 13 శాతం రైతుల వద్దే 10 ఎకారలకు పైగా భూములున్నట్లు గుర్తించింది. 10 ఎకరాల పరిమితి వరకు రైతు భరోసా పథకం లబ్ధిపై అందించాలనే ప్రతిపాదనపై ప్రభుత్వం గతంలో చర్చించింది. కానీ 7 ఏకరాలు వరకు ఉన్న రైతులకు ఈ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది.

**డిప్యూటీ సీఎం భట్టి సారథ్యంలో..**

రైతులకు ప్రతి ఏటా రెండు విడతలుగా రూ.7500 సాయం అందించడానికి సంక్రాంతి నాటికి ఈ పథకం ప్రారంభించాలని సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీని అమలుకు సంబంధించి.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో ఉప సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం విధితమే.

# తెలంగాణలో తగ్గిపోతున్న అడవుల విస్తీర్ణం

-మొదటిపేజీ తరువాయి

నేషనల్ పార్క్ వంటి రక్షిత ప్రాంతాలకు వెలుపల ఉన్న మిగిలిన అడవులు చాలా చిన్న చెట్లతోనే కనిపిస్తున్నట్లు రిపోర్ట్ తెలిపింది. పాత అడవులు క్రమంగా కనుమరుగవుతున్న విషయాన్ని రిపోర్ట్ స్పష్టంగా ప్రస్తావించింది. అంతే కాదు తెలంగాణలోని 13,480 చదరపు కిలోమీటర్ల రేంజ్ లోని రిజర్వ్ ఫారెస్ట్‌లలో చెట్ల బెరడును తీసేసి, చెట్టు మొదలులో లోపలికి కోత పెట్టి.. దాన్ని డెడ్ వుడ్ గా మార్చే ప్రక్రియ పెరుగుతోందని రిపోర్ట్ గుర్తించింది. దీంతో అలా డెడ్ వుడ్ ను అక్రమంగా అడవి నుంచి తరలించే పని కూడా జోరుగా జరుగుతోంది. తెలంగాణలో 2021-23 మధ్యకాలంలో 100.42 చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం తగ్గింది. ఇదే నిజం అంటోంది కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ. సో ఈ లెక్కలు చూస్తే తెలంగాణ కింది నుంచి మూడో స్థానంలో నిలిచింది. అంటే అటవీ విస్తీర్ణం తగ్గడంలో టాప్ త్రీలో ఉందన్న మాట. 2021లో 21,279 చదరపు కిలోమీటర్లు ఉన్న తెలంగాణ అటవీ విస్తీర్ణం 2023 నాటికి 21,179కు తగ్గింది. ఈ తరుగుదలలో మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ తర్వాతి స్థానంలో తెలంగాణ నిలిచింది. ఓవరాల్ గా 13 జిల్లాల్లో అటవీవిస్తీర్ణం తగ్గింది. ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 115.50 చదరపు కిలోమీటర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 95.55, నిర్మల్ జిల్లాలో 45.37 చదరపు కిలోమీటర్ల మేర అటవీ విస్తీర్ణం తగ్గింది. అయితే జగిత్యాల జిల్లాలో 54.70 చదరపు కిలోమీటర్లు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 50.33, మంచిర్యాల జిల్లాలో 34.96 చదరపు కిలోమీటర్లు మేర పరిధి పెరిగింది. అయితే అక్కడన్నీ యంగ్ ట్రీస్ మాత్రమే ఉన్నాయి. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ, అలాగే ఫీల్డ్ సర్వేల ద్వారా ఈ అటవీ విస్తీర్ణాలను లెక్కిస్తుంటుంది. రాష్ట్ర మొత్తం భూభాగంలో అటవీ విస్తీర్ణం 22.03% గా నమోదైంది. జాతీయ సగటు 25.17 శాతంతో పోలిస్తే ఇది తక్కువే. అటు అటవీ అగ్నిప్రమాదాల్లో తెలంగాణ దేశంలో ఏడో స్థానంలో నిలిచింది. 2023 నవంబర్ నుంచి 2024 జూన్ మధ్యలో రాష్ట్రంలో 13,479 కార్చిచ్చులు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎనిమిది, ములుగు తొమ్మిదో స్థానంలో నిలిచాయి. భద్రాద్రి జిల్లాలో 2,600, ములుగు జిల్లాలో 2,597 అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఫారెస్ట్‌లలో 3,308 చదరపు కిలోమీటర్లలో 10 సెంటీమీటర్ల కంటే తక్కువ మందం ఉన్న చెట్లు ఉన్నాయని, 8,608 చదరపు కిలోమీటర్లలో 20 సెంటీమీటర్ల వ్యాసం కలిగిన కొంచెం పెద్ద చెట్లు ఉన్నాయని, 3,048 చదరపు కిలోమీటర్లలో 30 సెంటీమీటర్ల వరకు వ్యాసం కలిగిన చెట్లు ఉన్నాయని ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ పేర్కొంది. ఈ అడవుల్లో 454 చదరపు కిలోమీటర్లు మాత్రమే 30 సెంటీమీటర్ల కంటే ఎక్కువ మందం కలిగిన చెట్లున్నాయి. సో ఈ లెక్కలు చూస్తే చాలు తెలంగాణలో అడవులు ఏ రేంజ్ లో తగ్గిపోతున్నాయో చెప్పడానికి. తెలంగాణలో అడవుల నష్టానికి ప్రకృతి విపత్తులు, కార్చిచ్చుల కారణం చాలా తక్కువే. అక్రమంగా నరికేయడంతోనే ఎక్కువ నష్టం జరుగుతోందన్నది క్లారిటీ వస్తోంది. చాలా వరకు ప్రాంతాల్లో చెట్లు నేలమట్టమైనట్లు రిపోర్ట్ చెబుతోంది. కొమ్మలు కొట్టేయడం, చెట్ల మొదళ్లలో గాట్లు పెట్టడం, ఇవన్నీ ఉన్నాయి. యూకలిప్టస్ తోటలను నరికివేయడం, అటవీ నివాసితులకు భూ కేటాయింపులను సులభతరం చేసిన ఖీఊఖీ చట్టం అమలుతో అటవీ విస్తీర్ణం తగ్గిందన్న వాదనను అటవీ అధికారులు వినిపిస్తున్నారు. సరే ఇవన్నీ ఒక లెక్క. ఓవరాల్ గా చూస్తే మరో సమస్య ప్రధానంగా కనిపిస్తోంది. పునరుత్పత్తి సరిగా లేకపోవడం సమస్యలను పెంచింది. అంటే అటవీ విస్తీర్ణాన్ని పెంచడం కోసం గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న చర్యలు పెద్దగా వర్కవుట్ కాలేదన్నది తాజా రిపోర్ట్ చూస్తే అర్థమవుతోంది.. 2015-16లో బడ్జెట్ లో హరితహారానికి 193 కోట్లు కేటాయిస్తే, 132 కోట్లు రిలీజ్ చేశారు. అందులో 130 కోట్లు ఖర్చు చేశారు. 2016-17లో 155 కోట్లు బ డ్జెట్ లో పెడితే, 155 కోట్లు రిలీజ్ చేయగా, 149 కోట్లు ఖర్చు చేశారు. మొదట్లో కొంత వరకు కరెక్ట్ గా డీల్ చేసినా రాను రాను కథ మార్చేశారు. 2021-22లో 150 కోట్లు బడ్జెట్ లో పెట్టగా, 77 కోట్ల రూపాయలు మాత్రమే రిలీజ్ చేశారు. అందులోనూ 52 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఇక 2022-23 చూస్తే 150 కోట్లు బడ్జెట్ లో పెట్టగా, 73 కోట్లు రిలీజ్ చేశారు. 49 కోట్లు ఖర్చు చేసినట్లు చూపించారు. సో లెక్కలు సరిగా లేవు. హరితహారం పనులూ అలాగే ఉన్నాయి. అందుకే తెలంగాణ అడవులకు ఈ గతి పట్టిందన్న విమర్శలు పెరుగుతున్నాయి. హరితహారం మొక్కలు నాటే కార్యక్రమం అభాసుపాలైంది. ప్రతి ఏటా లక్షల మొక్కలు నాటుతున్నట్లు కాగితాలపై చూపించి.. వాటిల్లో ఎన్ని మొక్కలు బతికున్నాయనే వివరాలు మాత్రం పక్కాగా చెప్పలేకపోయారు. ఏటా ఇదే జరిగింది. 9 సీజన్లుగా చేపట్టిన ఈ ప్రోగ్రామ్ ను సీరియస్ గా తీసుకోలేకపోయారు. గతేడాది కేసీఆర్ ప్రభుత్వం 6.37 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. నర్సరీల్లో మొక్కల పెంపకంతో పాటు, అవసరమైన స్థలాలు గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. కానీ ఏం లాభం? తెలంగాణ గ్రీన్ కవర్ చాలా దారుణంగా దెబ్బతిన్నది. 2015 నుంచి 2022 వరకు నిర్వహించిన 8 విడతల హరితహారం కార్యక్రమాల్లో సుమారు 236.54 కోట్ల మొక్కలు నాటినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందుకోసం ప్రభుత్వం సుమారు 6 వేల కోట్ల దాకా ఖర్చు చేసింది. ఏటికేడు హరితహారం యాక్షన్ ప్లాన్ లో నాటి ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చినా సీరియస్ నెస్ లేక వర్కవుట్ కాలేదంటున్నారు. ఆరో విడతలో మియావాకీ పద్ధతిని ఫాలో అయ్యారు. అప్పటికే రాష్ట్రంలో మొక్కలు నాటేందుకు ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల కొరత తీవ్రంగా ఉండడంతో తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు నాటాలనే ఉద్దేశంతో జపాన్ పద్ధతిని తీసుకొచ్చారు. స్వదేశీ చెట్ల ద్వారా దేశీయ అడవులను పునర్నిర్మించాలనుకున్నారు. కానీ మియావాకీ పద్ధతి అన్ని జిల్లాలో సక్సెస్ కాలేకపోయింది. ఆ తర్వాత ఉపాధి హామీ స్కీం కింద ప్రతి గ్రామంలో ప్రభుత్వ స్థలాలు గుర్తించి పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు ఏర్పాటు చేయాలనే టార్గెట్ పెట్టింది. కానీ, గ్రామాల్లో, పట్టణాల్లో స్థలాలు లేకపోవడంతో ఎక్కడో ఊరికి దూరంగా రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. ఇప్పుడవి కూడా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. బృహత్ ప్రకృతి వనాల లక్ష్యాన్ని కూడా పూర్తి స్థాయిలో సాధించలేకపోయారు. హరితహారం కొనసాగించాలనే పట్టుదలతో జాతీయ, రాష్ట్ర హైవేల పక్కన, రూరల్ ఏరియా రోడ్ల పక్కన స్థలాలు, ఇరిగేషన్ ల్యాండ్స్ లోనూ నాటారు. మొక్కలు నాటినప్పుడు ఉన్న శ్రద్ధ అవి పెరిగి పెద్దవి అవడంలో తీసుకోకపోవడం, పర్యవేక్షణ లేకపోవడంతో చాలా వరకు మొక్కలు చనిపోయాయి. కోతుల ఆహార వనాల పేరుతో ఒకే చోట పెద్ద ఎత్తున నాటిన పండ్ల మొక్కల జాడ కూడా ఇప్పుడు లేదు. అన్ని ల్యాండ్స్ లో మొక్కలు నాటేశామని కొత్త జాగాలు లేవని అధికారులు చెబుతూ వచ్చారు. మొక్కలు నాటేందుకూ జాగా లేకపోతే తెలంగాణలో అటవీ విస్తీర్ణం ఎందుకు తగ్గినట్లు.. అన్నది హాట్ టాపిక్ గా మారింది. తెలంగాణలో అడవులకు ఈ పరిస్థితి రావడానికి కారణం గత కేసీఆర్ హయాంలో చిత్తశుద్ధి చూపకపోవడమే. గత ప్రభుత్వం మొక్కల పర్యవేక్షణకు అవసరమైన నిధులు సకాలంలో ఇవ్వలేకపోవడం వల్లే చాలా వరకు చనిపోయాయని, దాంతో నాటినే చోటే మళ్లీ మొక్కలు నాటాల్సి వచ్చిందన్న వాదనలు గతంలోనే వినిపించాయి. ఎందుకంటే 9 విడతల్లో కలిపి ఖర్చు చేసింది 727 కోట్లుగానే ఉన్నట్లు ఆర్టీఐ ద్వారా రిప్లై వచ్చింది. బడ్జెట్ కేటాయింపులు, రిలీజ్ చేసిన నిధులు పక్కన పెడితే హరితహారానికి ఖర్చు చేసిందే అసలైన లెక్క. ఆ ఖర్చులోనే మొక్కలు కొనడం, నర్సరీల్లో పెంచడం, నాటడం వరకే. ఆ తర్వాత వాటి ఆలనా పాలనా చూసేదెవరు? మరి ఈ లెక్కన హరితహారం ఫెయిల్ అవడంతోనే ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2023లో అటవీ విస్తీర్ణం తగ్గిన రాష్ట్రాల్లో టాప్ త్రీలో తెలంగాణ ఉన్న పరిస్థితి.

# ఆసరా పెంపు ఎప్పుడూ...

**హైదరాబాద్ :** ఆ అవ్వ అడుగుతంది.. పింఛన్ పెంపు ఇంకెప్పుడని. మూడు చక్రాల అన్న ధీనంగా చూస్తున్నడు.. నెలానెలా వచ్చే 'ఆసరా' పెంపు కోసం. బీడీలు చుట్టే సోదరి నిరీక్షిస్తోంది.. హస్తం పార్టీ హామీ నెరవేరేదెప్పుడో అని.. ఇక నిరుపేద బతుకులు గూడు కోసం ఏడాదిగా నిరీక్షిస్తున్నారు. వీళ్లే కాదు.. రూ.2,500 నగదు తమకెప్పుడిస్తరని ఆడపడుచులు ఊరూరా ఎదురుచూస్తున్నారు. వీరంతా రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీ అమలు కోసం పడిగాపులు కాస్తున్న వారే..కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. ఎన్నికల ముందు ఆ పార్టీ ఊరూరా ప్రచారం చేపట్టింది. అధిష్టానంను రప్పించి హామీలను గుప్పించింది. స్వయంగా రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ ఆరు గ్యారెంటీలకు తమ హామీ అంటూ అభయం అందించారు. పవర్‌లోకి రాగానే మహాలక్ష్మి, రైతు భరోసా, యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత అందిస్తామన్నారు. రాష్ట్ర నేతలు సైతం ఇంటింటికీ వెళ్లి బ్రోచర్లు అందిస్తూ ఓట్లను అభ్యర్థించారు. గత ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తో, హస్తం పార్టీ ఇస్తున్న హామీలను నమ్మో జనం మూడు రంగులకు జై కొట్టారు. రేవంత్ సర్కారు కొలువు తీరింది. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తెచ్చింది. మిగతా హామీలు కూడా త్వరగానే నెరవేరుతాయని అంతా భావించారు. అయితే ఏడాది కాలంలో రైతు రుణమాఫీ, రూ.500లకు సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ వంటివి మాత్రమే అమల్లోకి వచ్చాయి. మెజార్టీ లబ్ధిదారులు ఉండే ఆసరా పింఛన్ పెంపు, నిరుద్యోగ భృతి, ఆడపడుచులకు ఆర్థిక సాయం వంటివి ఇంకా షురూ కాలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ప్రస్తుతం నడుస్తోంది. అయితే సొంత జాగా ఉన్న వారికే తొలిప్రాధాన్యం అంటూ సర్కారు పేర్కొంటున్న నేపథ్యంలో స్థలం లేని నిరుపేదలకు నిరీక్షణే మిగలనుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అన్నదాతలు చాలా మంది రుణమాఫీ కాక సర్కారుపై విమర్శలు గుప్పిస్తుండగా.. రైతు భరోసా ఇంకెప్పుడో అంటూ మిగతా వారు నిట్టూరుస్తున్నారు. ఇక సర్కారు నుంచి వినిపించే మాట మరో రకంగా ఉంది. ఆరు..నూరైనా అన్ని హామీలు నెరవేనుస్తామంటోంది. తమది 'గరీబీ హఠావో నినాదం' ఇచ్చిన పార్టీ అని చెబుతోంది. సంక్షేమం, అభివృద్ధి తమకు రెండు కళ్లు అంటూ పేర్కొంటోంది. గత సర్కారు చేసిన ఆరు లక్షల కోట్ల అప్పుల వల్లే ఆలస్యమవుతోంది అంటోంది. నిండుకున్న ఖాజానా నిత్యం కనిపిస్తున్నా అప్పులకు వడ్డీలు కడుతూనే ఒక్కో హామీని ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తున్నామని స్పష్టం చేస్తోంది. ఈ 'ఇందిరమ్మ రాజ్యం'లో ప్రతీ నిరుపేద మొములో చిరునవ్వు చూడడమే తమ లక్ష్యమంటోంది. అయితే ఓ వైపు అప్పులు.. మరో వైపు హామీలు..

## గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేత



-మొదటిపేజీ తరువాయి

కాగా.. జీవో నెంబర్ 29తో పాటు పలు రిజర్వేషన్లపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ గ్రూప్ - 1 అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. హైకోర్టులో తమ పిటిషన్లపై విచారణ జరిగే వరకు పరీక్షలు వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థులు కోరారు. పరీక్షలను వాయిదా వేసే ప్రసక్తే లేదని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. దీంతో అభ్యర్థులు చివరి నిమిషంలో సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఆఖరి నిమిషంలో పరీక్షలను వాయిదా వేయలేమని సుప్రీం కూడా తేల్చిచెప్పింది. హైకోర్టులో దీనిపై తేల్చుకోవాలని సూచించింది. ఆ తరువాత రేవంత్ సర్కార్ గ్రూప్-1 పరీక్షలను యదాదథంగా నిర్వహించింది. హైకోర్టులో గ్రూప్ - 1 అభ్యర్థులు వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చింది. హైకోర్టులోనూ అభ్యర్థులకు చుక్కెదురే అయ్యింది. పరీక్ష ఫలితాలను ఆపాలన్న అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేస్తూ నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పుతో గ్రూప్ -1 ఫలితాలకు ఆటంకం తొలగినట్లైంది.


ఇదిలా ఉండగా... ముందుగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను రద్దు చేయాలంటూ అభ్యర్థులు హైకోర్టు సింగిల్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేయగా.. ఆ పిటిషన్‌ను సింగిల్ బెంచ్ కొట్టివేసింది. దీంతో రెండు రోజులకే సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో పిటిషన్ వేశారు. గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను డివిజన్ బెంచ్ కూడా కొట్టివేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుతో డివిజన్ బెంచ్ ఏకీభవించింది. దీంతో గ్రూప్ -1 పరీక్షలకు అడ్డంకులు తొలగిపోవడంతో తెలంగాణ ప్రభుత్వం పరీక్షలను నిర్వహించింది. ఈఏడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 పరీక్షల ఫలితాలను ఆపాలంటూ అభ్యర్థులు మరోసారి హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ కూడా వారికి నిరాశే ఎదురైంది. అభ్యర్థులు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను ఈరోజు హైకోర్టు కొట్టివేసింది.

## రేవంత్ దూకుడు ఎందుకో?

-మొదటిపేజీ తరువాయి

కనిపిస్తున్నాయి.... ఎందుకంటే చంద్రబాబు నాయుడు ప్రత్యర్థిని అరెస్ట్ చేయాలంటే ఎంతో ఆలోచిస్తారు. అన్ని రకాలుగా రాజకీయంగా అంచనాలు వేసుకుంటారు. ఓటు బ్యాంకు ఉన్న వారు, సామాజికవర్గం కోణంలోనూ చూసి ఆయన ఆచి తూచి ప్రతి అడుగు వేస్తారు. ఏపీలో వైసీపీ నేతలపై కేసులు నమోదు కావడం లేదని, జగన్ ను ఇంకాఅరెస్ట్ చేయలేదెందుకని అక్కడ టీడీపీ క్యాడర్ సోషల్ మీడియాలో చంద్రబాబును ప్రశ్నిస్తుంది. అయినా చంద్రబాబు తొణకరు. బెణకరు. చట్ట ప్రకారమే చర్యలు ఉంటాయని, తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరికలు మాత్రం జారీ చేస్తుంటారు. ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు దాటుతున్నా అక్కడచిన్న స్థాయి నేతలు తప్ప పెద్దగా వైసీపీ నేతలు ఎవరూ అరెస్ట్ కాలేదు. కొడాలి నాని, వల్లభనేని వంశీ, జగన్ వంటి వారి విషయాల్లో మెతక వైఖరిని అవలంబిస్తున్నారని విమర్శలు సొంత పార్టీ నుంచి వినపడుతున్నా పెద్దగా పట్టించుకోరు చంద్రబాబు. కూల్ గా పనికానిచ్చేస్తారు. కానీ రేవంత్ రెడ్డి తెలంగాణాలో మాత్రం దూకుడుగా వెళుతున్నారన్న టాక్ వినపడుతుంది. ఎందుకంటే గతంలో ఎన్నడూ లేని విధంగా టాలీవుడ్ హీరోలను అరెస్ట్ చేయడంతో పాటు ప్రత్యర్థి పార్టీలపై కేసులను నమోదు చేయడంలో కూడా రేవంత్ రెడ్డి ముందుంటున్నారు. ఇప్పటికే అల్లు అర్జున్ ఎపిసోడ్ నడుస్తుంది. ఇంకా కొనసాగుతూనే ఉంది. దీంతో ఒక సామాజికవర్గంతో పాటు టాలీవుడ్ లో ప్రధానమైన వారంతా రేవంత్ రెడ్డికి వ్యతిరేకమయ్యే అవకాశముంది. ఇదే సమయంలో ఫార్ములా ఈ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేశారు. దీంతో కేటీఆర్ పై సానుభూతి వచ్చే అవకాశముందని చెబుతున్నారు. ఈ రెండు అంశాలు కీలకమైనవి.. సున్నితమైనవని.. జాగ్రత్తగా డీల్ చేసి తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేయాల్సిన రేవంత్ రెడ్డి స్పీడ్ గా వెళ్లి ప్రత్యర్థులకు అవకాశాన్ని అప్పగిస్తున్నారన్న వ్యాఖ్యలు కూడా గాంధీ భవన్ లో వినిపిస్తున్నాయి. మొత్తం మీద తన గురువు చంద్రబాబు పొలిటికల్ స్కూల్ నుంచి మాత్రం రేవంత్ రెడ్డి వచ్చినట్లు కనిపించడం లేదు. స్కూల్ ఒక్కటే అయినా సిలబస్ మాత్రం వేరుగానే ఉంది.

## సీసీ కెమెరాల మధ్యే ఇంటర్ ప్రాక్టికల్స్



**హైదరాబాద్ :** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 15 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఇక ఫిబ్రవరి 3 నుంచి 22వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. అయితే ఈసారి ఇంటర్ ప్రాక్టికల్స్ సీసీ కెమెరాల నిఘా నీడలో నిర్వహించాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. ఇప్పటివరకు విద్యార్థులకు వచ్చిన మార్కులను ఇంటర్ బోర్డు పోర్టల్‌లో నమోదుచేసేటప్పుడు మాత్రమే సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరిగేది. కానీ ఈసారి ప్రాక్టికల్స్ నిర్వహించే సుమారు 900 ల్యాబ్‌లలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో చాలా ప్రైవేటు, కార్పొరేటు కాలేజీలు ప్రాక్టికల్స్ చేయించకుండానే అధిక శాతం మంది విద్యార్థులకు పూర్తి మార్కులు ఇస్తున్నాయి. ఈ విషయాలు బయటకు రాకుండా ఆయా కాలేజీల యాజమాన్యాలు అధికారులను ప్రలోభపెట్టి మచ్చిక చేసుకుంటున్నారనే ఆరోపణలు సైతం వస్తున్నాయి. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు ఇంటర్ బోర్డు సీసీ కెమెరాల నీడలో ప్రాక్టికల్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. అలాగే ఇంటర్ పరీక్షల నిర్వహణలో కూడా పలుమార్పులు చేయనున్నారు. ఈసారి కొత్తగా ప్రశ్నపత్రాలపై క్యూఆర్ కోడ్‌తోపాటు సీరియల్ నంబరును సైతం ముద్రించనున్నారు. ఒకవేళ ఏదైనా పరీక్ష కేంద్రం నుంచి పేపర్ లీకైతే ఆ సీరియల్ నంబరు ఆధారంగా వెంటనే ఏ పరీక్ష కేంద్రం నుంచి పేపర్ లీకైందో గుర్తించేందుకు వీలుగా క్యూఆర్ కోడ్‌లో వివరాలు పొందుపరచనున్నారు. అలాగే ప్రశ్నపత్రాలు తడవకుండా ఈసారి బండిళ్లను లోడెన్సిటీ పాలీఇథలిన్ (ఎల్‌డీపీఈ) బ్యాగుల్లో పంపించనున్నారు. ఒకవేళ వాటిని మధ్యలో విప్పితే మళ్లీ అతకవు. దీంతో లీకైనట్లు గుర్తించవచ్చు. గతంలో ఇంటర్ హాల్‌టికెట్లను వారం, పది రోజులు ముందుగా విడుదల చేసేవారు. ఈసారి 4 వారాల ముందుగా జారీ చేయనున్నారు. అంటే ఫిబ్రవరి తొలి వారంలోనే హాల్‌టికెట్లు జారీ చేసే అవకాశం ఉంది. ఈ మేరకు విద్యార్థుల మొబైల్ నంబర్లుకు మెజేస్ కూడా అందుతుంది. అందుకు విద్యార్థుల నుంచి రెండేసి ఫోన్ నంబర్లు తీసుకొని, రెండింటికీ మెసేజ్‌లు పంపనున్నారు. ఏదైనా సమస్య వస్తే విద్యార్థులు ఫోన్లు చేసేందుకు వీలుగా హాల్‌టికెట్లపై హైదరాబాద్ ఇంటర్‌బోర్డు కార్యాలయంలో ఉండే పరీక్షల కంట్రోలర్‌తోపాటు ఆయా జిల్లాల ఇంటర్ విద్యాధికారు (డీఐఈఓ)ల మొబైల్ నంబర్లు పంపించనున్నారు

అగ్నిధార

## సంపాదకీయం

# చట్టం అందరికీ సమానమేనా?

భారత రాజ్యాంగం 3వ భాగంలోని ఆర్టికల్ 14 'చట్టం ముందు అందరూ సమానులే', 14 బి 'చట్టం అందరినీ సమానంగా రక్షిస్తుంది' అని స్పష్టంగా చెబుతుంది. ఆర్టికల్ 12 నుండి 35 వరకు పౌర హక్కుల గురించి చెబుతాయి. రాజ్యాంగంలో ఎన్ని మంచి అంశాలున్నా అవి యథాతథంగా అమలవుతాయన్న గ్యారంటీ లేదు. కారణం దాన్ని అమలు చేయాల్సింది అధికారంలో వున్న పార్టీల నేతలు. వారి ప్రయోజనాలను బట్టి అవి అమలవుతాయి. అందుకే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ "మన రాజ్యాంగం ఎంత మంచిదైనా దాన్ని అమలు చేసే పాలకులు మంచివారు కాకపోతే అది చెడ్డదవుతుంది. పాలకులు మంచి వారైతే రాజ్యాంగంలోని ఇబ్బందికర అంశాలు కూడా మంచిగా అమలయ్యే అవకాశం ఉంది. అందువల్ల ప్రజలు ఎలాంటి పాలకులను ఎన్నుకుంటారనే విజ్ఞతను బట్టి మన రాజ్యాంగం మంచి చెడ్డలు ఆధారపడి వుంటాయ"ని చెప్పారు. ఆయన చెప్పింది ఎంత అక్షర సత్యమో మనకు అనుభవం రుజువు చేస్తున్నది. హక్కుల కోసం, హామీల అమలు కోసం కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు చేసే ఆందోళనలను అణచివేసే పాలకులు మరోవైపు మాత్రం%ఔ%కోట్ల విలువైన సహజ సంపదను, ప్రభుత్వ ఆస్తులను కాజేస్తున్న, బ్యాంకులను లూటీ చేస్తున్న వారిని రక్షిస్తున్నారు. జైల్లో నిర్బంధించబడిన సంఘ సేవకుడు స్టాన్‌స్వామి చేతులు వణుకుతున్నాయి, నీటిని తాగలేకపోతున్నాను. స్ట్రా ఇవ్వమని కోరుకుంటే కనికరించని కోర్టు%ఔ%ఒక రాజకీయ నాయకుడికి జైల్లో దోమలు కుట్టకుండా చర్యలు తీసుకోవాలని చెప్పింది. అక్రమాలకు, అనైతిక చర్యలకు పాల్పడిన డేరా బాబాకు అర్జెంట్‌గా బెయిల్ ఇచ్చిన న్యాయస్థానం, తొంభై శాతం అంగవైకల్యంతో వున్న ప్రొఫెసర్ సాయిబాబాను పది సంవత్సరాలు నిర్బంధించింది. సుప్రీంకోర్టులో 82,640 కేసులు పెండింగ్‌లో ఉండగా అధికార పార్టీకి నిత్యం వంత పాడే జాతీయ టీవీ జర్నలిస్టు అర్ణబ్ గోస్వామికి బెయిల్ ఇవ్వడానికి, ప్రొఫెసర్ సాయిబాబా బెయిల్‌ను రద్దు చేయడానికి సెలవు రోజు పని చేసిందంటే చట్టం అందరికీ సమానమేనా అనే సందేహం కలుగక మానదు! కేంద్ర, రాష్ట్ర పాలకులు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, అదే రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నామని చెబుతూనే ఈ రకంగా వ్యవహరిస్తున్నందున చట్టం అందరికీ సమానమేనా! అనే సందేహం ఆలోచించే ప్రతిఒక్కరికీ పదేపదే వచ్చితీరుతుంది. "పిచ్చిలో కూడా ఒక పద్ధతి ఉంటుంది. అణచివేత చట్టాలన్నీ న్యాయ వ్యవస్థపై అపనమ్మకాన్ని సూచిస్తున్నాయి. అనుమానం ఉన్న వారందరినీ శిక్షించాలనే ఆత్రుత పాలకుల్లో ఉంటుంది. ఇన్నేళ్ళ మీ పాలన తర్వాత కూడా ఈ చట్టాలు అవసరమని మీరు భావిస్తే మీ పాలన ఎంత దౌర్భాగ్యంగా ఉందో తెలిసిపోతుంది" 1936లో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు సత్యమూర్తి అన్న మాటలు ఇవి. విదేశీ పాలకుల అణచివేతకు వ్యతిరేకంగా ఆనాడు మాట్లాడిన మాటలు ఈ నాటికీ వర్తిస్తున్నాయంటే పాలకులు మారారుకానీ వారి అణచివేత విధానాలు మారలేదన్నది స్పష్టం. పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పించిన రాజ్యాంగం, పరాయి పాలన నాటి రాజద్రోహ చట్టాన్ని కూడా అమలు చేసే అవకాశం కల్పించింది. 1860లో థామస్ బాబింగ్టన్ మెకాలే రూపొందించిన ఈ ఐపిసి కి 1871లో చేసిన సవరణ ప్రకారం "చట్టం ద్వారా స్థాపించబడిన ప్రభుత్వం పట్ల అసంతృప్తి కూడా రాజద్రోహమే". ఈ సెక్షన్ కింద 1891లో బెంగాల్‌కు చెందిన పత్రికా సంపాదకుడు జోగేంద్ర చందర్ బోస్‌పై మొదటి రాజద్రోహ కేసు నమోదైంది. ఆ తర్వాత 1897, 1908లో బాలగంగాధర తిలక్, 1922లో మహాత్మా గాంధీ లాంటి జాతీయోద్యమ నాయకులను ఈ చట్టం పేరుతో సంవత్సరాలుగా నిర్బంధించారు. "కోట్ల మంది భారతీయుల హక్కుల కోసం రాజును ధిక్కరించడమే నేరమైతే, ఆ నేరాన్ని పదేపదే చేస్తాను" అని తిలక్ ప్రకటించాడు. ఈ చట్టానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యోద్యమంలో అనేక ఉద్యమాలు జరిగాయి. అయితే స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళయినా ఈ రాజద్రోహ చట్టం ఇంకా అమలు అవుతూనే వుండడం పాలకుల స్వభావానికి నిదర్శనం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తెలంగాణ, కేరళ, మహారాష్ట్ర, కాశ్మీర్‌లలో జరుగుతున్న రైతాంగ పోరాటాలను కాంగ్రెసు నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం క్రూరంగా అణచివేసింది. కేరళలో ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చివేయడం, రైల్వే కార్మికుల, ఉద్యోగుల హక్కులను కాలరాయడం, చివరకు ఎమర్జెన్సీ విధించి దేశ పౌరుల హక్కులన్నింటినీ రాజ్యాంగం పేరుతోనే అణచివేయడం చూశాం. మన దేశ పాలకులు గ్రామీణ భూస్వాములు, పట్టణ పారిశ్రామికాధిపతుల పక్షాన నిలవాలని నిర్ణయించుకున్నందునే%ఔ% తమ హక్కులను అణచివేసిన ప్రతి సందర్భంలోనూ దేశ ప్రజలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు వాటిని కాపాడుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించు కునేందుకు పాలకులను ప్రతిఘటించారు. తగిన గుణపాఠం నేర్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూస్వామ్య, పారిశ్రామిక సంపన్నుల కోసం ప్రజల హక్కులను కాలరాస్తే, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఆ సంపన్నులతో పాటు, మత రాజ్య నిర్మాణం కోసం ఉద్యమకారులను, మేధావులను, విలేకరులను రాజద్రోహ చట్టం, ఉపా చట్టం, జాతీయ భద్రత చట్టం పేరుతో తీవ్ర అణచివేతకు పాల్పడుతుంది. బ్రిటీష్ పాలన నాటి రాజద్రోహ చట్టం 124 ఎ కింద ఈ పది సంవత్సరాల్లో వందల మందిపై కేసులు పెట్టగా, కేవలం ఆరుగురి మీద మాత్రమే నేరాలు రుజువయ్యాయి. 2016-19 మధ్య ఈ చట్టం కింద నమోదైన కేసుల సంఖ్య 160 శాతం పెరగగా, నేరాల నిరూపణ 3 శాతానికి పడిపోయింది. చట్ట విరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద 2015-2022 మధ్య 10,552 మందిని అరెస్టు చేశారు. ఇందులో నేరం రుజువైంది కేవలం 253 మంది మీద మాత్రమేనని కేంద్ర నేర పరిశోధన బ్యూరో ప్రకటించింది. అంటే ఈ చట్టం కింద అరెస్టయిన వారిలో కేవలం 2.2 శాతం మంది దోషులు కాగా, 97.8 మంది నిర్దోషులన్నమాట. దేశ పాలకులు స్వదేశీ పేరుతో విదేశీ పాలనా కాలం నాటి చట్టాలతో ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయిన మొదటి సంవత్సరంలో 160 మంది ముస్లిం యువకులను జాతీయ భద్రత చట్టం (ఎన్ఎస్ఎ) కింద అరెస్టు చేశారు. కాశ్మీర్‌కు చెందిన ఐజాజ్ బాబాపై గుజరాత్ పోలీసులు కేసు నమోదు చేసి 11 ఏళ్ళు జైల్లో పెట్టి చివరకు నిర్దోషి అని విడుదల చేశారు. ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్‌లో దళిత యువతిపై అత్యాచారం, హత్యకు పాల్పడి, చివరకు మృతదేహాన్ని తల్లితండ్రులకు అప్పగించకుండానే కాల్చివేసిన దుర్మార్గంపై వార్తాకథనం రాసిన జర్నలిస్టు సిద్ధక్ కప్పన్‌ను 711 రోజులు జైల్లో నిర్బంధించారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమ వార్తలు కవరేజీ చేసినందుకు 'న్యూస్ క్లిక్' నిర్వాహకుడు, ప్రముఖ ఇంజనీర్ ప్రబీర్ పుర్కాయస్తను రెండు సంవత్సరాల పాటు జైల్లో వుంచారు. ఇలా ఒకరిద్దరు కాదు, వందల మంది మేధావులు, రచయితలు, హక్కుల కార్యకర్తలు తప్పుడు కేసులను ఎదుర్కొంటున్నారు. మోడీ పది సంవత్సరాల పాలనా కాలంలో ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయారు. రైతుల ఆదాయం రెట్టింపు, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, అవినీతి నిర్మూలన ఇలా ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేకపోగా, అందుకు విరుద్ధంగా ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు అప్పగించారు. ఓడరేవులు, రైల్వే లైన్లు, విమానాశ్రయాలు, బ్యాంకులు, టెలికం, ఎల్ఐసి ఇలా అన్నీ ప్రైవేట్‌పరం అయిపోతున్నాయి. వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి మూడు నల్లచట్టాలను తెచ్చింది. ఉపాధి హామీ పథకానికి 2.72 లక్షల కోట్లు అవసరం కాగా, కేవలం 73 వేల కోట్లు మాత్రమే కేటాయించింది. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 25 సంవత్సరాల వారిలో 83 శాతం మందికి ఉద్యోగాలు దొరకడంలేదు. మరోవైపు సంపన్నుల సంపద భారీగా పెరుగుతున్నది. 2013లో అదానీ సంపద రూ.25,792 కోట్లు వుంటే 2022 నాటికి రూ.7,48,800 కోట్లకు పెరిగింది. ఇదే కాలంలో అంబానీ సంపద రూ.1,54,742 కోట్ల నుండి రూ.7,54,620 కోట్లకు చేరింది. వెయ్యి కోట్లకు పైగా ఆస్తులు వున్నవారి సంఖ్య 56 నుండి 169కి పెరిగింది. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, లలిత్ మోడీ లాంటి 46 మంది బ్యాంకుల్లో వేల కోట్లు లూటీ చేశారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన ఎన్నికల బాండ్ల విధానం ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీన పరచింది.

# దేశసమైక్యతా ప్రతీక జాతీయగీతం



భారత జాతీయ గీతమైన జనగణమన 1911లోరవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన, మొదటిసారి పాడిన గీతాన్ని 1911 డిసెంబర్ 27 న కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటిసారిగా పాడారు. జనగణమన భారత జాతీయగీతం. నోబెల్ బహుమతి గ్రహీత, రవీంద్రనాథ్ టాగోర్ రాసిన బెంగాలీ గీతంలోని మొదటి భాగం ఇది. భారత జాతీయ గీతం సంస్కృత పద భూయిష్టమైన బెంగాలీ భాషలో ఉంది. 1912 జనవరిలో ఈ గీతాన్ని "తత్వభోదిని" అనే పత్రిక "భారత విధాత" అనే పేరుతో ప్రచురించింది. 1950 జనవరి 24 న జాతీయగీతంగా రాజ్యాంగ సభ స్వీకరించింది. ఈ గీతానికి సంగీత బాణీ కూడా ముందుగా ఠాగూర్ సృష్టించారు. బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది. అప్పుడ ప్పుడు మొదటి, చివరి పాదాలను మాత్రమే పాడే పద్ధతి కూడా ఉంది. దీనికి 20 సెకండ్లు పడుతుంది. భారతదేశ జాతీయగీతం 'జనగణమన' గీతాన్ని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నిజానికి 1911లోనే రాశారు. అదే ఏడాది డిసెంబర్ 27న కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావే శాలలో దానిని ఆలపించారు. ఆ తర్వాత కూడా జాతీయోద్యమం నేపథ్యంలో ఆ గీతాన్ని అనేక సార్లు, అనేక వేదికల మీద ఆలపించారు. అయితే ఇప్పుడు మనం వినే ట్యూన్‌లో కాకుండా, నిర్దిష్టమైన స్వర కల్పన లేకుండా, ఎవరికి నచ్చిన రాగంలో వాళ్లు పాడుకునే వారు. జనగణ మనకు ఆ స్వరాన్ని కట్టింది ఒక ఐరిష్ జాతీయు రాలైతే... దానికి వేదికైంది చిత్తూరు జిల్లా మదనపల్లె అనే విషయం చాలా మందికి తెలియని తెలియదు. భారత స్వాతంత్రో ద్యమాన్ని బలపరిచిన డాక్టర్ అనీబిసెంట్ మదన పల్లెలో థియోసాఫికల్ కాలేజీని స్థాపిం చారు. ఐరిష్ జాతీయుడైన ప్రముఖ విద్యావేత్త జేమ్స్ హెన్రీ కజిన్స్ దాని ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. లండన్ మ్యూజిక్ కాలేజిలో చదువుకున్న ఆయన భార్య మార్గరెట్ కజిన్స్ అక్కడ సంగీతాన్ని నేర్పించేవారు. 1919లో దక్షిణ భారతదేశ పర్యటనలో ఉన్న రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకరోజు బెంగళూరు చేరుకున్నారు. అక్కడ ఉన్నపుడే ఆయనకు మదనపల్లె వాతా వరణం, జేమ్స్ కజిన్స్ కవిత్వం అంటే చాలా ఇష్టమైన ఠాగూర్, కజిన్స్ అక్కడే ఉన్న విషయం తెలుసుకుని,ఆయన విశ్రాంతి కోసం మదనపల్లెలోని థియోసాఫికల్ కాలేజీ చేరు కున్నారు. ఠాగూర్‌కు ప్రశాంత వాతావరణం కలిగిన థియో సాఫికల్ కాలేజీలో ప్రతి బుధవారం భోజనాల తర్వాత విద్యార్థులంతా కలిసి పాటలు పాడేవాళ్లు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఠాగూర్, ఒక కార్యక్రమంలో పాల్గొని, ఆ సందర్భంగా ఆయన స్వయంగా తన గొంతుకతో జనగణ మన ఆలపించారు. ఠాగూర్ కంఠస్వరం నుంచి వెలువడిన ఆ పాటకు విద్యార్థులంతా గొంతు కలిపారు. మార్గరేట్ కజిన్స్ కూడా ఆ సమయంలో అక్కడే ఉండి, పాటలోని దేశభక్తిని, జాతీయ భావాన్ని గమనించారు. కానీ అప్పటికి జనగణమనను ఎవరికి వారే తోచిన రీతిలో పాడుకునే వారు. ఎవరూ రాగయుక్తంగా పాడ లేదు. కనుక దానిని తానే స్వరబద్ధం చేయాలని నిర్ణయించుకున్నారు. తెల్లవారి ఆమె ఠాగూర్ ను కలిసి జనగణమనను స్వరబద్ధం చేయాలన్న తన కోరికను వెలిబుచ్చారు. దీనికి అంగీకరించిన ఠాగూర్, ఆమెకు ఆ పాట అర్థాన్ని వివరించారు. దానికి స్వరం ఎలా ఉంటే బాగుంటుందో సూచించారు. తర్వాత మార్గరేట్ కజిన్స్ తన విద్యార్థినుల సహాయంతో ప్రతి పదానికి అర్థం తెలుసుకుంటూ దానికి బాణీ సమకూర్చారు.తర్వాత ఠాగూర్‌కు తాను కట్టిన స్వరాన్ని వినిపించారు. కొన్ని చిన్న చిన్న సంగీత పరికరాలతో విద్యార్థులు రాగయుక్తంగా పాడిన జనగణమన గీతాన్ని విన్న ఠాగూర్ ఆమెను ఎంతగానో అభినందించారు. బెంగాల్‌లో పుట్టిన జనగణ మన గీతం మదనపల్లెలో స్వరాన్ని సమకూర్చు కున్నది. రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లెలో ఉన్న సమయంలోనే ఒక ఉదయాన థియోసాఫికల్ కాలేజీ ప్రాంగణం లోని చెట్టుకింద కూర్చుని జనగణమనను ఆంగ్లం లోనికి అనువదించారు కూడా. ఆ తర్వాత దానిని తన అందమైన చేతిరాతతో రాయడమే కాకుండా, కింది భాగంలో దాని పేరు 'మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' అని రాశారు. దాని కింద ఫిబ్రవరి 28, 1919 అని రాసి, సంతకం చేసి, మార్గరేట్ కజిన్స్‌కు బహుమానంగా ఇచ్చారు. మదనపల్లె కాలేజీ వదలివెళ్లే ముందు ఠాగూర్ దానిని 'దక్షిణ భారతదేశపు శాంతినికేతన్' అని కీర్తించారు. నిజానికి జనగణమన దేశభక్తి గేయం. 'జన గణ మన' ఇక నుంచీ మన కొత్త గణతంత్ర రాజ్యానికి జాతీయ గీతమనీ, దీన్ని అంతా గౌరవించి ఆదరించాలనీ 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఓ ప్రకటన చేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహోన్నత పాత్ర పోషించిన 'వందేమాతరం' గీతాన్ని కూడా జనగణమనతో సమానంగా గౌరవించి ఆదరించాలి" అని ఆ రోజున రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. భారతదేశ రాజ్యాంగం ఆర్టికల్ 51ఏలో ఈ గీతాన్ని గౌరవించా లంటూ ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రస్తావన కనిపిస్తుంది. "ప్రతి పౌరుడూ రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి. జాతీయ పతాకం, జాతీయ గీతం వంటి రాజ్యాంగ ఆదర్శాలు, లక్ష్యాలు, సంస్థలను గౌరవించాలి" అని ఈ చట్టం పేర్కొంటున్నది. ప్రార్థనగా, కృతజ్ఞతగా పఠించే 52 సెకన్ల ఈ చిన్న గీతానికి ఉన్నంత గుర్తింపు, భారత దేశంలో, ప్రపంచంలో కూడా మరే గీతానికీ లేదు. మన జాతీయ గీతం దేశసమైక్యతకు సరైన ప్రతీకగా నిలిచింది. జాతీయ గీతం, జాతీయ పతాకం పట్ల గౌరవం, ప్రేమాభిమానాలు ప్రదర్శించడ మంటే మాతృభూమిని గౌరవించుకోవడమే అవుతుంది. ఇది ప్రతి ఒక్కరిలో దేశభక్తిని, జాతీయ భావాన్ని నింపడానికి ఉపకరిస్తుంది. జనగణమన పాడినప్పుడు దాని అర్థాన్ని కూడా ఒక్కసారి మననం చేసుకోవాలి. దాని నేపథ్యాన్ని, అర్థాన్ని, ప్రాధాన్యతను గుర్తించి, తర్వాత తరం వారికి చేర్చాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# టీకాల అవిష్కరణకు ఆద్యుడు



ఆంత్రాక్స్, రబీస్ తదితర వ్యాధులకు మందులను కనిపెట్టడంలో మూలపురుషుడై అవిరళ కృషి సల్పిన సూక్ష్మజీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్. 19 వ శతాబ్దంలో గాలి సోకడం వల్ల అంటువ్యాధులు వస్తాయని నమ్మేవారు. గాలిలో రోగకారక క్రిములని మోసుకొచ్చే వస్తువుల వల్ల అంటు వ్యాధులు కలుగు తాయని అప్పుడు ఎవరికీ తెలీదు. సొంత కుటుంబంలో జరిగిన విషాద సంఘటనలు, పాశ్చర్ తన పరిశోధనలను కలరా, మశూచి వ్యాధులకు మూలమైన వ్యాధి కారకాలను కనుగొనే దిశలో కొనసాగేట్లు చేశాయి. నేడు మనం చిన్న పిల్లలకు కలరా, మశూచి, పోలియో రాకుండా ముందుగానే వేయిస్తున్న 'టీకాలు' ఆ మహానుభావుని ఆలోచనే. వ్యాధి వచ్చినప్పటి కంటే రాకుండా తీసుకోనే జాగ్రత్తలే మేలని ముందుగా "వ్యాక్సి నేషన్" ద్వారా వ్యాధులను రాకుండా ముందుగానే కట్టడి చేయవచ్చని సూచించాడు. అంతేకాదు వ్యాధి సోకినా దానిని నియంత్రించి, రూపుమాపే మందులను కూడా కనుగొనేందుకు మార్గం చూపించాడు. పాశ్చర్ తన ప్రయోగాలను ఉపయోగించి సూక్ష్మజీవులు వాస్తవానికి ఇతర సూక్ష్మజీవుల నుండి ఉత్పత్తి అవుతాయని, ఊరికే గాలిలోంచి ఊడిపడవని నిరూపించారు. నేడు లక్షలాది అంటు రోగాలను తగ్గించేందుకు మన ఆధునిక వైద్యశాస్త్ర రంగంలో మందులున్నాయి. దానికి ఎంతో కృషి సల్పిన, నేటికీ నిత్యం శ్రమిస్తున్న ఎంతో మంది సూక్ష్మ జీవశాస్త్రవేత్తలకు లూయీ పాశ్చర్ వంటి వారు ఏర్పరిచిన శాస్త్రీయ విధానమే మూలాధారం. లూయీ పాశ్చర్ (డిసెంబరు 27, 1822 %-% సెప్టెంబరు 28, 1895) ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త. వ్యాధులకు కారణం సూక్ష్మక్రిములను కనుగొని రోగ నివారణకు పాశ్చర్ బాటలు వేశారు. టీకాల ఆవిష్కారానికి ఇతడు ఆద్యుడు. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారుచేశాడు. రాబర్ట్ కోచ్, ఫెర్డినాండ్ కాన్తో పాటు జీవశాస్త్ర వ్యవస్థాపక త్రయంలో ఒకరు. పాలు ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే పద్ధతిని ప్రవేశ పెట్టిన వ్యక్తిగా సుపరిచితుడు. ఈ పద్ధతిని నేడు "పాశ్చరైజేషన్" అంటారు. కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. పాశ్చర్ కొన్ని అద్భుత ప్రయోగాలు చేసి సూక్ష్మ జీవులు ఒకదాన్నుండి ఒకటి పుడతాయని, గాల్లోంచి ఊడి పడవని నిరూపించాడు. ఆయన ప్రతిపాదించిన రోగకారక క్రిమి సిద్ధాంతం (%+వతీఎ ్ష్త్రవశీతీఎ శీట ఎఱంవఱుంవ%) వైద్య శాస్త్రంలో ఒక విప్లవాత్మకమైన భావనగా చెప్పుకోవచ్చు. అంతేకాక ఆయన వ్యాధి యొక్క వ్యాప్తిని అరికట్టేందుకు ఆస్పత్రులలో చేతులు కడుక్కోవడం వంటి పరిశుభ్రతా పరమైన పద్ధతులు ప్రవేశ పెట్టాడు. పాశ్చర్ అత్యంత సునిశితమైన, క్రమబద్ధమైన ప్రయోగాలు చేసి ఎన్నో ప్రమాద కరమైన సూక్ష్మజీవులను కనుగొన్నారు. ఆ సూక్ష్మజీవులని అరికట్టే వాక్సీన్ లు రూపొందించి మనుషులనే కాక, జంతువులను కూడా ఎన్నో భయంకరమైన వ్యాధుల నుంచి కాపాడారు. పాశ్చర్ 1822 సంవత్సరం డిసెంబరు 27న ఫ్రాన్స్ లోని డోల్ గ్రామంలో జన్మించాడు. పాశ్చర్ పాఠశాలకు వెళ్ళకుండా కొంతవరకు విద్యావంతుడయ్యాడు. చిత్రలేఖనంలో మంచి ప్రతిభ కనపరిచేవాడు. తల్లిదండ్రులతో పాటు ఇరుగుపొరుగు వారివి, స్నేహితులవి బొమ్మలు పెయింట్ చేశాడు. గణితం, భౌతిక, రసాయనిక శాస్త్రాలంటే ఇష్టమున్న పాశ్చర్ ఉపాధ్యాయ జీవితాన్ని గడపాలను కొనేవాడు. పదహారేళ్ల వయసులో కాలేజీ చదువు కోసం పారిస్ లో అడుగుపెట్టాడు. డాక్టరేట్ పూర్తిచేసి 1848లో స్ట్రాస్ బర్గ్ విశ్వ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులయ్యారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కూతురు మేరీ లారెంట్ ను పెళ్ళిచేసుకోగా, అయిదుగురు పిల్లలు పుట్టినా, టైఫాయిడ్ వల్ల ఇద్దరు, మశూచి వల్ల ఒకరు, ముగ్గురు మరణించారు. పాశ్చర్ అంగారక పదార్థాలు ధ్రువిత కాంతిని ఏ విధంగా విచలనం చెందిస్తాయో అధ్యయనం చేసి "స్టీరియో కెమిస్ట్రీ" అనే కొత్త రసాయన శాస్త్రాన్ని రూపొందించారు. తరువాత తన పరిశోధనలను పులియడం (ఫెర్మెంటేషన్ ) వంటి అంశాలపై కొనసాగించి సూక్ష్మక్రిములపై అనాదిగా ఉన్న భావాలను ఖండించి కొత్త సిద్ధాంతాలను రూపొందించాడు. ద్రక్షసారా (వైన్) వల్ల వచ్చే వ్యాధులు, నిల్వచేసే పద్ధతులు, వెనిగర్ తయారీ మొదలైన అనేక అంశాలపై కొత్త విషయాలు కనుగొన్నాడు. రేబీస్ అనేది వైరస్ ల వల్ల కలిగే ఓ భయంకరమైన వ్యాధి. అది కుక్కల నుండి మనుషులకి సోకుతుంది. ఈ వైరస్ బాక్టీరియాల కన్నా అతి చిన్నదైన వస్తువు. కనుక పాశ్చర్ వాడిన సూక్ష్మదర్శినిలో ఇది కనిపించ లేదు. ఆ వైరస్ వ్యాధితో కేంద్ర నాడీ వ్యవస్థ పై ప్రభావితం చేస్తుంది. పాశ్చర్ ఆ వ్యాధి సోకిన జంతువుల వెన్నుపాము నుంచి ద్రవం సంగ్రహించి, వివిధ పద్ధతుల చేత ఆ ద్రవం యొక్క రోగ తీవ్రతని క్షీణపరిచి, ఆ ద్రవాన్ని తిరిగి కుక్కల మీదకి ఎక్కించి రేబీస్ కి వాక్సీన్ ని రూపొందించారు. కోళ్లకు వచ్చే కలరా వంటి పారుడు వ్యాధిపై పరిశోధన జరిపి వ్యాధి కారకాలైన సూక్ష్మజీవులను బలహీనపరచి ఇతర కోళ్ళకు ఎక్కించి వాటిలో రోగనిరోధక శక్తి పెరిగి తర్వాత కాలంలో రోగం రాకుండా రక్షిస్తుందని నిర్ణయానికి వచ్చారు. 1870 దశాబ్దంలో టీకా పద్ధతులను పశువులలో వచ్చే ఆంత్రాక్స్ వ్యాధి మీద ప్రయోగించాడు. ఈ విధంగా కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. అందువలన మనిషులు గాని, జంతువులు గాని అంటు వ్యాధితో మరణిస్తే ఆ శవాన్ని దహనం చేయాలని చెప్పారు. భూమిలో పాతిపెడితే శరీరంలోని క్రిములు బయటకు వచ్చి వాటివలన ఇతరులకు ఆ వ్యాధులు వ్యాపిస్తాయని వివరించాడు. పాశ్చర్ తన పూర్తి జీవితాన్ని శాస్త్ర పరిశోధనలకు అంకితం చేశారు. సంకల్ప బలం, నిరంతర శ్రమతో విజయాన్ని సాధించవచ్చని పాశ్చర్ విశ్వాసం. పాశ్చర్ సూక్ష్మ జీవశాస్త్రంలో అత్యుత్తమ గౌరవమని పిలిచే లీవెన్ హోక్ బహుమతిని 1895లో పొందాడు. రెండు సార్లు గుండె పోటు, తరువాత పక్షవాతం వచ్చినా జీవితాంతం పరిశోధన చేసి మానవాళికి వెలకట్టలేని సేవ చేసిన పాశ్చర్ 1895 సెప్టెంబరు 28న పరమపదించారు. లూయిస్ పాశ్చర్ జ్ఞాపకర్థంగా ఆయన మరణించిన రోజైన సెప్టెంబరు 28న ప్రపంచ రేబీస్ దినోత్సవం జరుపు కుంటారు.

# మహామండలపూజలో పాల్గొన్న మాజీ ఎం.పి రావుల

### శరణగోశాలతో,అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన దేవాలయ ప్రాంగణం

### జాతర జనములో కలిసి తిరిగిన రావుల

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** గురువారం శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా మండల పూజ అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఇట్టి పూజ కార్యక్రమంలో మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి పాల్గొని పూజలునిర్వహించారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి కి ఆలయ కమిటీ పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు అని గురుస్వామి నందిమల్ల అశోక్ తెలిపారు. అనంతరం ఉత్సవమూర్తికి రావుల.చంద్రశేఖర్ రెడ్డి అభిషేకాలునిర్వహించారు.స్వామి వారి చక్రస్నానం మరియు ఊరేగింపులో పాల్గొన్నారు. అన్నం అయ్యప్పతో స్వామివారికి నైవేద్యం సమర్పించి స్వాములకు స్వయంగా భిక్ష వడ్డించారు.రావుల.చంద్రశేఖర్ రెడ్డి గురుస్వాములకు,గానపరులకు,నాయిబ్రహ్మణులకు ఘనంగా అయన సన్మానం చేసారు. రావులచంద్రశేఖర్ రెడ్డి రాజానగరం జాతరలో కలియతిరుగుతూ తన వెంట ఉన్న నాయకులు, కార్యకర్తలకు తినుబండారాలు ఇప్పించి తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసి ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు ముత్తుకృష్ణ,నరేందర్, బీచుపల్లి యాదవ్,నందిమల్ల అశోక్, కాగితాలగి రి,వెంక టేష ,ప్రకాష్,బాలు నాయుడు ఆలయ కమిటీ అధ్యక్షులు నగేష్, గట్టు.వెం కన్న,బి.ఆర్.ఎస్ నాయకులు పి.రమేష్ గౌడ్, నంది మల్ల.శారద,నాగన్న యాదవ్, ఉంగ్లమ్మ. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,పెబ్బేరు.రాజశేఖర్, జాత్రు నాయక్, యుగంధర్ రెడ్డి,యాదయ్యాగౌర్,నాతమయ్య, ఎం.డి.గౌస్,వడ్డే. రమేష్,వహీద్ ,తోట.శ్రీను,ఆటో యూనియన్ నాయకులు యాదయ్య,తాతరాములు,అనిల్, జెంగిడివెంకటేష్,గుర్రంశ్రీను తదితరులు పాల్గొన్నారు.



# దేశ, రాష్ట్ర రాజకీయాల్లో సిపిఐ ది కీలక పాత్ర

### జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ రాములు

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** దేశ, రాష్ట్ర రాజకీయాల్లో సిపిఐ కీలక భూమిక పోషించిందని, పుట్టి 100వ ఏడాదిలో అడుగుపెట్టిన నేపథ్యంలో చరిత్రను గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి పట్టణం సిపిఐ కార్యాలయంలో సిపిఐ 100వ ఆవిర్భావ దినాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆఫీసు వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లాకార్యవర్గ సభ్యులు శ్రీరామ్, గోపాలకృష్ణ, శ్రీహరి మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భవించిందన్నారు. దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని పిలుపునిచ్చింది సిపిఐ మాత్రమేనన్నారు. సిపిఐ ని లేకుండాచేయాలని సిపిఐ పై మూడు కుట్ర కేసులు పెట్టారని, వాటిని ఛేదించుకొని ప్రజల పక్షాన అలుపెరుగని ఉద్యమాలు నడిపిందన్నారు. కార్మికులు కర్షకులు బడుగు బలహీన మైనార్టీ వర్గాల హక్కుల కోసం ఉద్యమాలు నడిపిందన్నారు. దేశంలో సిపిఐ పాల్గొనని ఉద్యమాలు లేవన్నారు. తెలంగాణ ప్రాంతంలో సిపిఐ సాగించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖిత దిగిందన్నారు. నిజాం సర్కార్ మెడలు వంచేందుకు భూమికోసం, భుక్తి కోసం, వెట్టి నుంచి ప్రజల విముక్తి కోసం పోరాటం నడిపిందన్నారు. పేదలకు పది లక్షల ఎకరాలను పేదలకు పంచిన ఘన చరిత్ర సిపిఐ సొంతమన్నారు. ఈ ఉద్యమంలో4500 మంది సిపిఐ నేతలు, కార్యకర్తలు అమరులయ్యారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సిపిఐ మడమ తిప్పని పోరాటం చేసిందని, ప్రత్యేక రాష్ట్రం కావాలని జాతీయ పార్టీ తీర్మానం చేసిందన్నారు. సిపిఐ ఆవిర్భవించి డిసెంబర్ 26 కు 100 వ ఏడులోకి అడుగుపెట్టిందన్నారు. వనపర్తిజిల్లాలో పార్టీ ఉన్న, లేని గ్రామాల్లో సిపిఐ పోరాటాల చరిత్రను వచ్చేడిసెంబర్ 26 వరకు ఏడాది పాటు విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ పిలుపునిచ్చిందన్నారు. నల్లగొండలోఈ డిసెంబర్ 30వ తేదీన 100వ సంవత్సరం సందర్భంగా భారీ బహిరంగ సభ జరుగుతుందని పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, చంద్రయ్య, రవీందర్, గోపాలకృష్ణ, శ్రీహరి, ఎత్తం మహేష్, శివ, భూమిక శిరీష చిన్న కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.




# నేడు అయ్యప్ప స్వామికి మహా పుష్ప యాగం



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథనిలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజ సందర్భంగా స్వామివారికి శుక్రవారం మహా పుష్ప యాగాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ గురువారం తెలిపారు. గోదావరి నది తీరంలో స్వామివారి ఉత్సవ విగ్రహానికి చక్ర స్నానం అనంతరం ఆలయంలో మూలమూర్తికి మహా పుష్ప యాగం ఉదయం 8:30 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. వివిధ రకాల పుష్పాలతో మహా పుష్ప యాగంలో స్వామివారిని అభిషేకించిచనున్నట్లు తెలిపారు.మధ్యాహ్నం ఒంటి గంటకు భక్తులకు ప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ




**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం డిసెంబర్ 26. :** జర్నలిస్టుల హక్కుల సాధనలో అలుపెరగని పోరాటం చేస్తూ ఆ రాష్ట్రంలో అతి పెద్ద పాత్రికేయ సంఘంగా ఉన్న డీజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర మహాసభను జనవరి.10.2025 శుక్రవారం నాడు, కరీంనగర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర డీజేఎఫ్ శాఖ ఆధ్వర్యంలో.. నిర్వహించనుండటం సంతోషించదగ్గ విషయం. ఈ సభకు ప్రతీ డీజేఎఫ్ సభ్యులు,సంఘ రాష్ట్ర,జిల్లా,మండల నేతలతోపాటు ప్రతీ పాత్రికేయుడు అత్యధిక సంఖ్యలో హాజరై మద్దతు ఇవ్వవల్సిందిగా.. పేరుపేరునా మనవి.ఈసభను ఉద్దేశించి గురువారంరోజు చెన్నూరు పట్టణంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో.. జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మోటపల్కుల వెంకట్, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు.కోల శ్రీనివాస్.ఆదేశాలమేరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమ%శీ%లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాసానిరామేశ్, ప్రధాన కార్యదర్శి తుంగ రమేష్, కార్యదర్శి తగరంవెంకటేష్,సభ్యులు మొహిన్. సాయి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల కాటన్ సెర్చ్



**అగ్ని ధార న్యూస్. మందమర్రి డిసెంబర్ 26.:** కాసిపేట మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో గల,పెద్దనపల్లి పదో వార్డులో.. పోలీసులు కాటనర్ సెర్చ్ నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా.. అక్కడ ఉన్న 40 మోటార్ సైకిల్స్ మరియు ఒకఆటోడాక్యుమెంట్స్ లేని పేపర్లను చెక్ చేసి, మిగతా వాటిని ఫైన్ వేయడం జరిగింది. అందులో భాగంగా.. మందమర్రి సిఐ. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్క వెహికల్ కి డాక్యుమెంట్స్ మరియు ఇన్సూరెన్స్ పేపర్లు ఉండాలి. హెల్మెట్ పెట్టుకోవాలి. అలాగే బెక్స్ పై అవగాహన కల్పించి, సైబర్ నేరాలు జరగకుండా.. అవగాహన కల్పిస్తూ, ప్రతి ఏరియాలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు మీరేకు వస్తే పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని, ఏదైనా సమస్య ఉంటే తక్షణమే 100 కాల్ చేయాలని, ప్రజలకు తెలియపరిచారు.ఇందులో భాగంగా..మందమర్రి సిఐ. శశిధర్ రెడ్డి అలాగే కాస్పేట ఎస్సై, ప్రవీణ్. దేవపూర్ ఎస్సై, ఆంజనేయులు. అలాగే మందమర్రి అడిషనల్ ఎస్సై.శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం ప్రారంభించిన జి.ఎం




**అగ్ని ధార న్యూస్. మందమర్రి డిసెంబర్ 26. :** మందమర్రి వృత్తి శిక్షణ కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ...కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన నూతన కార్మికులు,గనులు మరియు డిపార్ట్మెంట్ల కార్మికులతో రక్తదానం చేయడం చాలా అభినందనీయం అని అన్నారు.గతంలో మందమర్రి వృత్తి శిక్షణ కేంద్రంలో అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించారని గుర్తు చేశారు.జిల్లాలో తలసేమియా,సికిల్ సెల్ వ్యాధులు అధికంగా ఉన్నారని వీరికి ప్రతినెల రక్తం అవసరం ఉంటుందని. సింగరేణి సంస్థ ఉత్పత్తితో పాటు,సామాజిక సేవలో కూడా ముందుంటుందని అన్నారు.ప్రతినెల వీరికి రక్తదాన శిబిరాలు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు.రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసా పత్రము,పండ్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి.ఎం విజయప్రసాద్,వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్ శంకర్, ట్రైనింగ్ అధికారి అశోక్ కుమార్,ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ శైలేంద్ర సత్యనారాయణ,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్,రెడ్ క్రాస్ సొసైటీ బెల్లంపల్లి సబ్ డివిజన్ సభ్యులు సూరం లక్ష్మీనారాయణ,తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ లో హంగామా చేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్..!


**అగ్నిధార న్యూస్ గోదావరిఖని :** గోదావరిఖని పట్టణంలోని శివాజీ నగర్ లో గల ప్రముఖ భార్అండ్ రెస్టారెంట్లో బుధవారం రోజు అర్ధరాత్రి తన అనుచరులతో కలిసి మంథని రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనిల్ రెడ్డి, ఆయన అనుచరుడు శ్రీనివాస్ రెడ్డి సుమారుగా రాత్రి 11 గంటలకు సమయంలో బార్కు వచ్చి క్యాషియర్ నారాయణరెడ్డిని అసభ్య పదజాలంతో దూషిస్తూ, నిన్ను నీ యజమానినీ చంపేస్తానని బెదిరించడంతో పాటు బార్ లో పనిచేస్తున్న వర్కర్లను కూడా ఇష్టారితిన తిట్టడంతో స్థానిక గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో 329,296,351, బిఎన్ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని గోదావరిఖని వన్ టౌన్ఎస్సై రమేష్ తెలిపారు.

# పలు వివాహ వేడుక లో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి దంపతులు



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** గురువారం హైదరాబాద్ ఆనంద కన్వెన్షన్, హిమాయత్ సాగర్ శంషాబాద్లో జరిగిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్ కుమార్తె కమలకావ్య కిరణ్,రాహుల్ సాయి వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సింగిరెడ్డి వాసంతి వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అలంకృత ఫోర్త్ స్టార్ కన్వెన్షన్ , శమిర్పేట్ హైదరాబాద్ లో జరిగిన నాగర్ల సుజాత, వెంకట్ రామి రెడ్డి గార్ల కుమారుడు డా" సాయి చరణ్ రెడ్డి వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిదంపతులు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వివాహ వేడుకలో రావుల



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్. జి. గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు బిజిలి నాగేంద్రం కుమారుడు డాక్టర్ బిజిలి చరణ్ కు చైత్రతో వివాహం జరిగింది. ఇట్టి వివాహానికి బిజిలి లక్ష్మి నాగేంద్రంల ఆహ్వానం మేరకు మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ ,మున్సిపల్ కౌన్సిలర్ కంచె రవి కౌన్సిలర్లు ఉంగ్లం తిరుమల్ , నాగన్న యాదవ్, కానాయపల్లి మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మునిగిళ్ళ అశ్విని వెంకట రాములు,వనపర్తి జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అశ్విని రమేష్ వనపర్తి పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అశ్విని చంద్రకుమార్, సదుర్ల రామస్వామి,నాయకులు టిడిపి గౌస్, నందిమల్ల రమేష్ , మహమ్మద్ వహీద్, అమరేందర్, తోట శ్రీనివాసులు తదితరులు వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

# భూలక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ



### జహీరాబాద్ ఎంఎల్ఏ మాణిక్ రావు.

**అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి)** జిల్లా ఝరాసంఘం మండలం కొల్లూర్ గ్రామం శివారు లో కక్కర వాడ గ్రామ వాసి నిర్మించి నిర్వహించిన బూలక్ష్మమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన ,అమ్మవారికి బోనాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు, ఝరాసంఘం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,మాజి మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్,గ్రామ మాజి సర్పంచ్ బస్వరాజ్ పాటిల్,మాజి సర్పంచ్ లు పరమేష్,కిషన్,నాయకులు డా: నాగన్న, కోట ధనరాజ్ గౌడ్, కొల్లూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు, వెంకట్ ,కొల్లూరు గ్రామ ప్రజలతో పాటు కక్కర వాడ, సంగం( కే) తుమ్మన్ పల్లి,తదితరా గ్రామాల ప్రజలు,పాల్గొన్నారు,..

# తలకొండపల్లి ప్రధాన చౌరస్తాలో టిఫిన్ సెంటర్ ప్రారంభం

### మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండలం సాలార్ పూర్ గ్రామానికి చెందిన కనకాల రాకేష్ తలకొండపల్లి ప్రధాన చౌరస్తాలో నూతనంగా ప్రారంభించిన టిఫిన్ సెంటర్ ను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు, మాజీ ఎంపీటీసీ ప్రియరమేష్, నాయకులు బాబా, జంగయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దోకూరి ప్రభాకర్ రెడ్డి సోదరుడు నరేందర్ రెడ్డి మృతదేహానికి నివాళులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల%శీ% పడకల్ గ్రామానికి చెందిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి సోదరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోకూరి నరేందర్ రెడ్డి గత కొన్ని రోజులుగా హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది దీంతో గ్రామంలో ప్రజలు విషాద%శీ%లో మునిగి పోయారు .ఈ విషయం తెలుసుకున్న పలువురు నాయకులు వారి పార్థివ దేహానికి పుల మాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, మరియు జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీజీ వెంకటేష్ మనుమరాలి పెళ్లి వేడుకలలో ఆర్యవైశ్య నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ప్రముఖ పారిశ్రామికవేత్త సంఘ సేవకుడు మాజీమంత్రి మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ కుమారుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కూతురు ఆర్య పన్య వివాహ మహోత్సవం శంషాబాద్ లోని జిఎంఆర్ ఎరీనాలో గురువారం అంగరంగ వైభవంగా జరిగింది ఈ వివాహ వేడుకలకు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్య కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా మహాసభ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి విస్సన్న కర్రల చంద్రకుమార్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల రమేష్ జిల్లా కోశాధికారి శివా జగదీశ్వర్ అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్ల పల్లి శ్రీధర్ పిఆర్ఓ రాజయ్య వంగూరు అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, వెల్దండ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, అచ్చంపేట అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కొండూర్ గోవర్ధన్, కూన రవి, చిదంబరం,పోలవిష్ణు, కొ రివి శేఖర్, మిరియాల విజయకుమార్ తోపాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## రెండు రోజులుగా వాన ముసురు తో ఇళ్లకే పరిమితమైన ప్రజలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండల లోని గ్రామాలలో రెండు రోజులుగా వర్షపు ముసురు ఎడతెరిపి లేకుండా కురుస్తుంది మబ్బులు కమ్ముకొని అప్పుడప్పుడు వర్షపు ముసురు పడుతూ, చల్లని గాలులు వీస్తున్నాయి దీనివల్ల చలి ప్రభావానికి ప్రజలు బయటికి రాకుండా ఇంటికి పరిమితమయ్యారు. కల్వకుర్తి నియోజకవర్గం మొత్తం చల్లని గాలులతో ముసురు కురుస్తుంది. ఇంకా రెండు రోజులు చల్లని గాలులతో ముసురు కురుస్తుంది అని చెప్పారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆరోగ్యం విషమం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ, సీనియర్ నేత మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి విషమించింది.కొన్ని రోజుల క్రితం గుండె పోటుకు గురవ్వగా నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయనకు వెంటిలేటర్పై చికిత్స కొనసాగుతోంది. ఈ క్రమంలో పలువురు నాయకులు ఆయనను పరామర్శించారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

– రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

– రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో చిన్నాభిన్నం





**అగ్నిధార న్యూస్ మంథని :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను త్వరలో పూర్తిస్థాయిలో అమలు చేస్తామని రాష్ట్ర ఐ టీ , పరిశ్రమలు , శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇప్పటికే మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేశాం ఇంకా కొన్ని త్వరలోనే అమలు చేస్తామన్నారు. రైతులకు ఇప్పటికే రెండు లక్షల రుణమాఫీ చేశామని, కౌలు రైతుల విషయంలో పంట పండించిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని ఆలోచించి రైతు బోనస్ అందించి నేరుగా వారి ఖాతాలో డబ్బు చేరే విధంగా ఏర్పాటు చేశాం లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. పది సంవత్సరాలపాటు కౌలు రైతులను పట్టించుకోని టిఆర్ఎస్ పార్టీ కౌలు రైతుల గురించి గగోలు పెడుతున్నారని భూమిలేని ప్రతి కౌలు రైతుకు వారు పండించిన పంటకు బోనస్ నేరుగా వారి అందించడంతో కౌలు రైతులకు మేలు జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి ఇద్దరు కలిసి సమావేశం ఏర్పాటు చేసి రైతుబంధు ఇంకా మెరుగైన రీతిలో అమలు చేయాలని ప్రణాళికలను రూపొందించారని త్వరలోనే రైతులకు రైతుబంధు అమలు చేస్తామని తెలిపారు. కొద్దిగా ఆలస్యమైన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి మాటను నిలుపుకుంటుందని ప్రతి హామీని నెరవేరుస్తుందని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# ఖని లో ఘనంగా జరిగిన సిపిఐ శత వార్షికోత్సవాలు

అరుణ పతాకాలను ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్ నగర కార్యదర్శి కే కనకరాజ్ .



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో శత వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. శత వార్షికోత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకొని భాస్కరరావు భవన్లో సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే కనకరాజ్ ప్రధాన చౌరస్తాలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోషిక మోహన్లు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే.కనక రాజ్ ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లా గౌడ్ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ కే.స్వామి లు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంలో నగర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు ప్రజా పోరాటంలో అలుపెరుగని పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు స్వతంత్రానికి పూర్వం ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ స్వతంత్రం కావాలని నినదించిందని నాటి స్వతంత్ర పోరాటం నుండి తెలంగాణ సాయుధ పోరాటం మలిదశ తెలంగాణ పోరాటం వరకు కమ్యూనిస్టు పార్టీ పోరాటం చరిత్రను నిలిచిపోతుందని పేర్కొన్నారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4,500 మంది యువ కమ్యూనిస్టులను కోల్పోయిన మొక్కవోని ధైర్యంతో పోరాట జెండాను విడువని కమ్యూనిస్టు పార్టీ వేల గ్రామాల్లో 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిందని గుర్తు చేశారు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఐదు డివిజన్లో నుండి సిపిఐ బరిలో నిలవడం ఉందని ప్రజల ఆదరించి ఐదు డివిజన్లోనికి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శత వార్షికోత్సవాలను పురస్కరించుకొని రామగుండం నగరంలో భాస్కరరావు భవన్, ప్రధాన చౌరస్తా , ఎల్బీనగర్, లెనిన్ నగర్, కస్తూరిబాయ్ నగర్, ఫైవ్ ఇంక్లైన్ కాలనీ, బస్టాండ్ కాలనీ ,పవర్ హౌస్ కాలనీ, జనగామ , కొత్త కూరగాయల మార్కెట్ తో పాటు పలు డివిజన్లో సిపిఐ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డబ్ల్యూ బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరెల్లి పోషం, సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య ,మడికొండ ఓదేమ్మ, మాటెటి శంకర్ ,మార్కపురి సూర్య, టీ.రమేష్ కుమార్,పడాల కనకరాజు, రేణిగుంట్ల ప్రీతం, శనిగరపు చంద్రశేఖర్ సిరిసిల్ల మల్లేష్ ,రేణుక,తిరుమల, బోడగుంట కనకయ్య గంగారపు చంద్రయ్య జగన్, అబ్దుల్ కరీం, ఆసాల నవీన్,రాజమ్మ, విజయ,నర్మద సంబోదు కొమరయ్య,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి



సమత ఫౌండేషన్ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నగేష్

**అగ్నిధార న్యూస్ (రామగుండం):** మనమంతా మహనీయుల త్యాగాలను మరువకుండా వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని సమత ఫౌండేషన్ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నగేష్ కోరారు. గురువారం మిలింద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సిరొంచ పరివర్తన భవనంలో నిర్వహించిన మహనీయుల జాతర కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. డాక్టర్ అంబేద్కర్ నిమ్న జాతిలో పుట్టి ఎన్నో అవమానాలు ఎదుర్కొని, కృషితో, పట్టుదలతో, కష్టపడి ఉన్నత చదువులు చదివి ప్రపంచ దేశాలకు జ్ఞాన జ్యోతిగా నిలిచారని కొనియాడారు. నవభారత నిర్మాణం కోసం, సమసమాజ స్థాపన కోసం రాజ్యాంగ అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాలకు, స్త్రీలకు రిజర్వేన్లు కల్పించడం ద్వారా నేడు నేను ఒక ఉపాధ్యాయురాలు కాగలిగానని అన్నారు. నేనే కాదు ఎంతో మంది మహిళలు చట్టసభల్లో, వివిధ రంగాలలో వివిధ ఉద్యోగాల్లో ఉన్నారంటే కారణం బాబా సాహెబ్ ఇచ్చిన రాజ్యాంగమేనని అన్నారు. మాత రమాబాయి అంబేద్కర్ త్యాగం వెలకట్టలేనిదని, తన నలుగురు బిడ్డలకు పోషక ఆహార లోపంతో కోల్పోయినప్పటికీ, మనందరినీ తన బిడ్డలుగా అనుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యం చేరే దిశగా

నిరంతరం సపోర్టు చేసిందని తెలిపారు. అస్పృశ్యులైన శూద్రులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు విద్య లేక అధోగతి పాలయ్యారని విద్య ఒక్కటే మనందరి జీవితాలు మారుస్తుందని విద్యాలయాలు నెలకొల్పి మనందరికీ విద్యని అభ్యసింప చేయడానికి మహాత్మా జ్యోతిబాపూలే, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే లు ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారని తెలిపారు. పెరియార్ ఇవీ రామస్వామి, నారాయణ గురు, సంతు గాడ్సే బాబా, భీర్సా ముండ, మాన్యవర్ కాన్సిరాం ఇలాంటి మహనీయులు ఎందరో తమ జీవితాలను మనందరి కోసం త్యాగాలు చేశారని వారు త్యాగాలను మనం మరవకుండా మన ముందు తరాలకు తెలియజేయాలని కోరారు.

## అన్వర్ కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

అన్వర్ మృతి తీరని లోటు ఎల్ హెచ్ పిఎస్ ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండల కేంద్రంలో ఎండి అన్వర్ మృతి చెందడం జరిగింది. అన్వర్ మృతి పట్ల లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ సంతాపం ప్రకటించారు. ఆయన మృతి కడ్తాల్ ప్రజలకు తీరని లోటు అని అన్నారు.అన్వర్ తో తనకున్న స్నేహ సంబంధాన్ని గుర్తు చేశారు. చిన్ననాటి నుండి తనతో రేషన్ డీలర్ నడిపేటప్పుడు తన సలహాలు సూచనలు తీసుకొని నడిపించే వాడినని ఆయన గుర్తు చేశారు. అన్వర్ లాంటి మిత్రుడి మృతిని జీర్ణించుకోలేకపోతున్నానని తెలిపారు. అన్వర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. అనంతరం అన్వర్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ పాండు మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు నాయకులు మంగళపల్లి నరసింహా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ , ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 15 న డిల్లీ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు ఇచ్చిన సందర్భంగా సిపిఐ శత వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం 8వ కాలనీ ఏఐటియుసి కార్యాలయం లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మరియు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దినేష్ ను పూల బోకె అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దినేష్ మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం పోరాడుతున్న నన్ను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సంస్థ నా సేవలను గుర్తించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు తో నేషనల్ అవార్డు ఇవ్వడం సంతోషం గా ఉందని, ఈ అవార్డు స్వీకరించడం వల్ల నాపై మరింత సామాజిక బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజల సహకారం తో అవార్డు రావడం జరిగిందని ఆయన అన్నారు. ఏఐటియుసి నాయకులు బుర్ర తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్ ప్రకాశ్, నాయకులు రాజారత్నం, జీగురు రవిందర్, అన్నారావు, ఎం.ఎ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిధార http://www.agnidharanews.com

# సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ,మత రాజకీయాలకు వ్యతిరేకం

## సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** : ప్రజాస్వామ్య పరిరక్షణకు, మత రాజకీయాలకు వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు.కమ్యూనిస్టు పార్టీ స్థాపించి నేటికి 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రం లో నీ బస్టాండ్ సమీపంలో సిపిఐ పార్టీ జెండాను సిపిఐ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ

100 సంవత్సరాల వ్యవధిలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో విజయాలను సాధించిందని,

కమ్యూనిస్ట్ పార్టీ అఫ్ ఇండియా (సిపిఐ) పార్టీ 1925 డిసెంబర్ 26,వతేదీన కాన్పూర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించబడిందని,నాటి స్వతంత్ర ఉద్యమం నుండి నేటి తెలంగాణ ఉద్యమం వరకు వీరోచితంగా పోరాడింది కమ్యూనిస్టు లేనని,కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పదవులు ఉన్నా లేకున్నా ప్రతినిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కడు పేద వాడికి అండగా కార్మిక ,కర్షక ,విద్యార్థి ,యువజన ,మహిళా , ఉద్యోగ , ఉపాధ్యాయ , రచయితలు ,కళలు , కళారంగం , శాస్త్ర సాంకేతిక రంగాలు , పత్రికా మీడియా రంగాలు , ఏర్పాటు చేసి దేశ అభివృద్ధి లో దేశ ప్రజల సంక్షేమం , లో సిపిఐ పాత్ర మరువలేనిది ,ఈ రోజు ప్రజలు అందరూ దేశం లో భరోసా గా జీవిస్తున్నారని, కానీ బిజెపి ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని, దీనికి నిదర్శనమే హెూం మంత్రి పార్లమెంటులో అమీత్ షా వ్యాఖ్యలే నిదర్శనమని, ఇప్పటికైనా హెూం మంత్రి జాతికి క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని, లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అలాగే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే సిపిఐ తగిన రీతిలో స్పందిస్తుందని తెలిపారు.100 ఏళ్లుగా ఎర్ర జెండా ను మోస్తున్న వీరులకు వారి కుటుంబాలకు , వీర మరణం పొందిన అమరులకు కష్టాలు కన్నీళ్లు ఎన్నో త్యాగాలు తో పార్టీ ని కాపాడుతున్న ప్రతి కమ్యూనిస్టు ముద్దు బిడ్డలకు విప్లవ జోహార్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోడం స్వామి,అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి మానస్ కుమార్.సిపిఐ పట్టణ కార్యదర్శి చంద్రగిరి ఉదయ్, అంజి, సహాయ కార్యదర్శి కల్లేపల్లి శంకర్, ఓదెలు, నవీన్, లక్ష్మణ్,శంకర్, బండారి సదానందం, రవి, రమేష్ మరియి వివిధ శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో విషాదం




**నిజామాబాద్ :** కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేగింది. ఒకే రోజు ఓ ఎస్సై, లేడీ కానిస్టేబుల్ సహా సహకారం సంఘంలో పని చేసే కంప్యూటర్ ఆపరేటర్ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పని చేస్తోన్న నిఖిల్ అనే యువకుడు ఒకేసారి అదృశ్యం కావడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు బుధవారం రాత్రి గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు లభ్యమయ్యాయి. అటు, జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఎస్సై ఆచూకీ కోసం గాలించగా కొద్దిసేపటి తర్వాత గురువారం ఉదయం ఎస్సై మృతదేహం లభ్యమైంది.గాంధారి మండల కేంద్రానికి చెందిన శ్రుతి బీబీపేటలో పని చేస్తుండగా.. మెదక్ జిల్లాకు ) చెందిన సాయికుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేసి బదిలీపై భిక్కనూరు వచ్చారు. ఎస్సై అక్కడ పని చేసిన సమయంలోనే వీరిద్దరికీ పరిచయం ఏర్పడిందని పోలీసులు భావిస్తున్నారు. వీరి ఆత్మహత్యకు గల కారణాలేంటి.? అసలేం జరిగింది.? అనే దానిపై ఆరా తీస్తున్నారు.

**ఫోన్ సిగ్నల్ ఆధారంగా..**

భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి స్విచ్ఛాఫ్ రావడంతో పోలీసులు ఆయన కోసం ఆరా తీయడం ప్రారంభించారు. అటు, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న లేడీ కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళు తున్నట్లు స్టేషన్‌లో చెప్పి బయటకు వచ్చారు. మధ్యాహ్నం అయినా కూతురు ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వీరు గాంధారి మండలం గుర్జాల్‌లో ఉంటున్నారు.అయితే, శ్రుతి స్టేషన్ నుంచి ఎప్పుడో వెళ్లిపోయినట్లు పోలీసులు తెలపడంతో పేరెంట్స్ అధికారులను సంప్రదించారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఎస్పీ ఆధ్వర్యంలోని బృందాలు వెంటనే అక్కడికి చేరుకున్నాయి. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి సెల్‌తో పాటు బీబీపేటకు చెందిన నిఖిల్ సెల్ కూడా దొరికింది. అలాగే, భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన చెప్పులు, నిఖిల్ చెప్పులు కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించగా లేడీ కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రుతి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎస్సై ఫోన్ స్విచ్ఛాఫ్ అని వస్తుండడంతో ఆయన ఆచూకీ లభించలేదు. ఏం జరిగి ఉంటుందన్నది అంతుచిక్కడం లేదు. ముగ్గురూ కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎస్సై సాయికుమార్ మృతదేహం సైతం లభ్యం కావడంతో ఏం జరిగిందనే దానిపై ఆరా తీస్తున్నారు.

# శ్రీతేజను పరామర్శించిన బీఆర్ఎస్ బృందం



**హైదరాబాద్ :** సంధ్య థియేటర్ ఘటనలో గాయపడి కిమ్స్ లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ను చెప్పిన మాజీ మంత్రి టి .హరీష్ రావు నేతృత్వం లోని బీ ఆర్ ఎస్ నేతల బృందం పరామర్శించింది. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పింది. హరీష్ రావు మాట్లాడుతూ .దురదృష్టకరమైన ఘటన లో గాయపడిన శ్రీతేజ్ ను కేసీఆర్ సూచనతో బీ ఆర్ ఎస్ నేతలం పరామర్శించాం. శ్రీతేజ్ కోలుకుంటున్నారు ,వైద్యానికి శ్రీతేజ్ స్పందిస్తున్నారు. .శ్రీతేజ్ కు స్పర్శ కూడా మెరుగైందని డాక్టర్లు చెబుతున్నారు. భగవంతుడి దీవెనలతో శ్రీ తేజ్ కోలుకుని మళ్ళీ మామూలు మనిషిలా బయటకు రావాలని కోరుకుం టున్నామని అన్నారు. .కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం భాస్క ర్ రావు నేతృత్వం లో శ్రీతేజ్ కు మంచి వైద్యాన్ని అందిస్తోంది. తొక్కిసలాట లో మరణించిన రేవతి కి మా ప్రగాఢ సానుభూతి. తాను మరణిస్తున్నా కొడుకు శ్రీ తేజ్ ను రక్షించుకోవడానికి రేవతి పడ్డ తపన మనం చూశానీ.వతి అందరి మనసు ను కరిగేలా చేసింది. .ఇక్కడ రాజకీయాలు మాట్లాడే సందర్భం కాదు. ప్రతిపక్షాల పై సీఎం రేవంత్ నెపాన్ని నెడుతున్నపుడు రాజకీయాలు మాట్లాడలేక ఉండని పరిస్థితి. సంధ్య థియేటర్ ఘటన జరిగిన పది రోజులకు సీఎం ,మంత్రులు స్పందించారు. గురుకులాల్లో చనిపోతున్న పిల్లల కుటుంబాలను రేవంత్ రెడ్డి ,ఆయన మంత్రివర్గం ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. గురుకులాల పిల్లల మాతృ మూర్తుల శోకాన్ని సీఎం ఎందుకు గుర్తించడం లేదు. చట్టం అందరికీ సమానమే అంటున్న సీఎం రేవంత్ కొండారెడ్డి పల్లి లో మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య కు కారణమైన వారిని ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు. సాయిరెడ్డి రాసిన ఆత్మహత్య లేఖలో ఉన్న తన సోదరులపై రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోరు ? రేవంత్ రెడ్డి సోదరులను కనీసం పోలీస్ స్టేషన్ కు కూడా పిలవరా ? సినీ ఇండస్ట్రీ రాష్ట్ర ప్రభుత్వం చర్చల గురించి రాష్ట్ర ప్రజలు ఏమనుకుంటున్నారో అందరికీ తెలుసు . ప్రేమానురాగాలతో మనసులు గెలవాలి కానీ భయాందోళనలు సృష్టించి కాదు. రాష్ట్రానికి మంచి జరిగితే అందరం హర్షించాలని అన్నారు.

## 8 కోట్లు వసూలు చేసిన మహిళా కానిస్టేబుల్

**కరీంనగర్ :** డబ్బున్న వ్యక్తులతో సాన్నిహిత్యంగా మెలుగుతూ, అనంతరం బ్లాక్ మెయిల్ చేస్తూ పలువురిని ముప్పుతిప్పలు పెట్టి దాదాపు రూ. కోటి వరకు దండుకుంది ఓ మహిళా హోం గార్డు. ఏకంగా పోలీస్ శాఖలో హోంగార్డుగా పనిచేస్తూ వ్యవహరించిన తీరు ఆ శాఖకే కళంకం తెచ్చిపెట్టేలా ఉంది. ఈ సంఘటన సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే..వేములవాడలో హోంగార్డుగా పనిచేస్తుండగా రాజన్న ఆలయ అనే మహిళ.. అదే జిల్లాలో ఏఈగా పనిచేసి రిటైర్డ్ అయిన శేఖర్‌తో కొంత కాలం క్రితం పరిచయం పెంచుకుంది. తన భర్త ఆరోగ్యం బాగాలేదని నమ్మబలికి అతని నుంచి రూ. 5లక్షలు వసూలు చేసింది. కొన్ని రోజుల తర్వాత తన డబ్బులు తిరిగి ఇవ్వాలని శేఖర్ అడిగాడు. దీంతో సదరు హోం గార్డు శేఖర్ ఫొటోలు మార్ఫింగ్ చేసి.. వాటి ద్వారా బ్లాక్ మెయిల్‌కి దిగింది. దీంతో బాధితుడు వేములవాడ ఠాణాలో డిసెంబర్ 5న ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.ఆ తర్వాత వేములవాడ రూరల్ మండలం అనుపురానికి చెందిన పరశురామ్‌తో లేడీ హోంగార్డు పరిచయం పెంచుకొని ఇలాగే బ్లాక్ మెయిల్ చేసి రూ.45 లక్షలు కాజేసింది. మోసపోయిన పరశురాం అక్టోబర్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లో ఇద్దరు న్యాయవాదులు కలిసి ఉన్న ఫొటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతూ మరో రూ.15 లక్షలు డిమాండ్ చేయడంతో వేములవాడ ఠాణా, హైదరాబాద్‌లో డిసెంబర్ 3న వేరు వేరు కేసులు నమోదయ్యాయి. మరో ఘటనలో వేములవాడలోని సుభాష్‌నగర్‌లో సుజాతతో ఆమె మహిళా కానిస్టేబుల్‌గా పరిచయం చేసుకున్నది. ఖరీదైన కార్లలో ఆమె దగ్గరికి వస్తూ పరిచయం పెంచుకుని, అప్పుడప్పుడూ రూ.9 లక్షలు అప్పు తీసుకుంది. డబ్బులు అడిగితే రేపు మాపు అంటూ ముఖం చాటేయసాగింది. మోసపోయానని గ్రహించిన బాధితురాలు డిసెంబర్ 11న వేములవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆర్థికంగా ఉన్న పలువురితో పరిచయాలు పెంచుకుని ఈ కిలేడీ కానిస్టేబుల్ రూ. కోటి దాకా లూటీ చేసింది. మొత్తం 8 కేసులు ఆమెపై నమోదయ్యాయి.

## అల్లు అర్జున్‌కు 11 గండం



**హైదరాబాద్ :** అల్లు అర్జున్ కు నెంబర్ 11 గండం పట్టుకుందని వార్తలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అసలు ఈ నెంబర్ 11 గండం ఏంటో ఒకసారి తెలుసుకుందాం..ప్రస్తుతం సినీ ఇండస్ట్రీ మొత్తం అల్లు అర్జున్ కేసు గురించే మాట్లాడుకుంటున్నారు. అల్లు అర్జున్ చేసిన ఒకే ఒక్క తప్పు కారణంగా ఇండస్ట్రీ మొత్తం ఆ బరువు మోస్తుందని ఇప్పటికే స్టార్ హీరోల అభిమానులు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే అల్లు అర్జున్ చేసిన తప్పు చేశారని కొన్ని సీసీ టీవీ ఫుటేజ్ ను చూస్తే తెలుస్తుంది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన వల్ల బెనిఫిట్ షోలు తీసివేయడంతో పాటు టికెట్ రేట్లు కూడా పెంచేది లేదు అంటూ తెలంగాణ ప్రభుత్వం బాంబ్ పేల్చింది. ఇక అల్లు అర్జున్ చుట్టు వివాదాలు చుట్టుకున్నాయి. బెయిల్ వచ్చిందని సంతోషపడేలోపు మరొకటి వచ్చి పలకరిస్తుంది. అల్లు అర్జున్ ను వెంటాడుతున్న సమస్యలకు కారణం నెంబర్ 11 అని అంటున్నారు..అల్లు అర్జున్ కు ఒక గండం ఉందని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. అల్లు అర్జున్ మే 11 న నంద్యాల శిల్పా రవికి మద్దతుగా ప్రచారం చేశారు. అప్పటి నుంచి అతన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. మెగా ఫ్యామిలీతో విడిపోయాడు. ఆ తర్వాత ఒక్కో వివాదం అతన్ని వెంటాడుతుంది. ఇక ఇప్పుడు సంధ్య థియేటర్ ఘటన జరిగిన తర్వాత పోలీసులు ఆయన్ను 11 న అదుపులోకి తీసుకున్నారు. నిన్న ఆయన్ను పోలీసులు 11 గంటలకే విచారించారు. ఇవన్నీ చూస్తుంటే 11 గండం నిజమే అని ఆయన ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు. ఇక అల్లు అర్జున్ 6వ ఇంట్లో శని ఉన్నాడని. అందుకే ఈ వివాదాలు వస్తున్నట్లు వేణు స్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్ ను పరామర్శించిన వేణు స్వామి..కలియుగంలో డబ్బు ఎక్కడుంటే రిస్క్ అక్కడ ఉంటుందని తెలిపారు. అది అనుకోకుండా జరిగిన ఒక సంఘటన ఎవరూ కావాలనుకొని చేసింది కాదన్నారు వేణు స్వామి. మార్చి 29 వరకు అల్లు అర్జున్ జాతకం బాలేదు?ఆ తర్వాత బాగుందని వెల్లడించారు వేణు స్వామి. జాతకాలను బట్టి అన్ని జరుగుతాయని కూడా వెల్లడించడం జరిగింది. అంతేకాదు వచ్చే ఏడాది మార్చి 29 వరకు ఇలాంటి వరుస సమస్యలు ఆయనను వెంటాడుతాయని వేణు స్వామి అంటున్నారు.. అంతేకాదు అల్లు అర్జున్ నెక్ట్ త్రివిక్రమ్ తో సినిమా చేస్తున్నాడు. ఆ మూవీకి గ్యాప్ తీసుకుంటున్నాడు. మరి మార్చి తర్వాత అయిన అల్లు అర్జున్ కు అంతా సెట్ అవుతుందేమో చూడాలి.

## సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వం భరోసా నిచ్చింది

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.

**కోరుట్ల :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు చర్యలు చేపట్టిందని వేములవాడ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం కోరుట్ల పట్టణంలోని జీ.ఎస్.గార్డెన్స్ లో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు ప్రారంభ మాస పత్రికలను వేములవాడ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రెవెన్యూ డివిజన్ లో ఆర్డీవో ల ఆధ్వర్యంలో ట్రిబ్యునల్స్ ద్వారా నిరాదరణకు గురైన తల్లిదండ్రులైన వృద్ధుల కేసులను సత్వరంగా పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించాల్సిన పిల్లలు నిరాదరిస్తున్న సందర్భాల్లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో వారి సంఘ ప్రతినిధులు చేస్తున్న సేవలను ప్రభుత్వ విప్ అభినందించారు. వృద్ధులైన తల్లిదండ్రుల్లో చైతన్యం కోసం హరి ఆశోక్ కుమార్ ప్రత్యేకంగా వారి అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్ పిలుపు మాస పత్రికను ప్రారంభించడము,అవగాహన సదస్సులు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు.సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఉపాధ్యక్షులు పి.హనుమంత రెడ్డి,ఎం.డి. యాకూబ్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ , పుప్పాల ప్రభాకర్,టీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి,అసోసియేట్ అధ్యక్షుడు ఎండి.మహమూద్,సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.


## బీరెల్లి స్వప్న కు మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు

**జగిత్యాల :** మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మద్ది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల డిసెంబర్ 24 న హైద్రాబాద్ లోని హెచ్ఐసీసీ నోవాటెల్ హోటల్ లో మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు ప్రధానోత్సవంలో భాగంగా జగిత్యాల పట్టణానికి చెందిన సామాజికవేత్త బీరెల్లి స్వప్న కి ఉమెన్ టాప్ 20లో 15 వ స్థానం దక్కిందని తెలిపారు. ఇందుకుగాను మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మద్ది ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రాండ్ ప్రోగ్రాంలో ఇమ్మద్ది శివ కుమార్ చేతిలో మీదుగా మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ బీరెల్లి స్వప్న అవార్డు అందుకున్నారు.ఈ మేరకు జగిత్యాల చెందిన పలువురు ప్రముఖులు బీరెల్లి స్వప్న ను అభినందించారు. ఈ సంధర్భంగా బీరెల్లి స్వప్న మాట్లాడుతూ తనకు మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు అందించినందుకు మానేపల్లి జ్యువెలర్స్,వారాహి సిల్క్స్, ఇమ్మద్ది ఫౌండేషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## యాదవులను చైతన్యవంతులు చేయడానికి కృషి చేయాలి

**జగిత్యాల :** జిల్లాలో ఉన్న యాదవులందరిని చైతన్య పరచడానికి యాదవ విద్యావంతులు, మేధావులు అవగాహన ఉన్న ప్రతి ఒక్కరు కృషి చేయాలని యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్, జిల్లా ముఖ్య సలహాదారుడు కొలుముల రమణ యాదవ్, రెబ్బాస్ మల్లన్న యాదవ్ సుభాష్ యాదవ్ అన్నారు.. బుధవారం జిల్లా లోని బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ తల్లీ ఫంక్షన్ హాల్లో యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని నిర్వహించి యాదవుల చైతన్యం,ఐక్యత,సమస్యల పరిష్కారం సభ్యత్వ నమోదు భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు..

అగ్నిధార




# ముఖేశ్ మామయ్యా సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు


**జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టి ప్రీ వెడ్డింగ్ వీడియో చూశారా..?**

జాతి రత్నాలు, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సినిమాలతో హీరోగా సూపర్ బ్రేక్ అందుకోవడమే కాకుండా.. తన ఫ్యాన్ బేస్‌ను అమాంతం పెంచేసుకున్నాడు నవీన్ పొలిశెట్టి మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత నవీన్‌పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు . చాలా రోజుల తర్వాత నవీన్ పొలిశెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రీ వెడ్డింగ్ వీడియో లాంచ్ చేశారు మేకర్స్. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని %ఖీశీతీబఅవ ఖీశీబతీ జఱఱఅవమ్ఱం% కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.

# ఓటీటీలోకి రాబోతున్న 'కేసీఆర్' మూవీ



జబర్దస్త్ రాకింగ్ రాకేశ్ కథానాయకుడిగా నటిస్తూ, నిర్మించిన తాజా చిత్రం కేశవ చంద్ర రమావత్ (కేసీఆర్). ఈ సినిమాకు 'గరుడ వేగ' అంజి దర్శకత్వం వహించగా.. అనన్య కృష్ణన్, లోహిత్, మైమ్ మధు, తనికెళ్ల భరణి, తాగుబోతు రమేష్, ధనరాజ్, జోర్దార్ సుజాత తదితరులు కీలక పాత్రల్లో నటించారు. నవంబర్ 22న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఆహాలో ఈ సినిమా డిసెంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని రంగబాయి తండాకు చెందిన యువకుడే కేశవచంద్ర రమావత్ (కేసీఆర్). చిన్నతనంలో తెలంగాణ ఉద్యమం నడుస్తున్న సందర్భంలో కేసీఆర్ ప్రసంగాలు విని ఆయనపై అభిమానం పెంచుకుంటాడు. తండాలో అందరూ అతన్ని చోటా కేసీఆర్ అని పిలుస్తుంటారు. పేద గిరిజన కుటుంబం కావడం వల్ల కుటుంబాన్ని తానే వృద్ధిలోకి తీసుకురావాలని తపిస్తుంటాడు. అదే ఊరిలో ఉండే మరదలు మంజు (అనన్య కృష్ణన్) కేశవ చంద్ర రమావత్‌ను ప్రేమిస్తుంటుంది. ఇరు కుటుంబాలు కూడా వారిద్దరికి పెళ్లి చేయాలనే నిర్ణయానికి వస్తారు. అయితే బాగా చదువుకున్న పట్నం అమ్మాయిని పెళ్లాడితే జీవితం బాగుంటుందని, కుటుంబ ఆర్థిక స్థితిగతులు కూడా మెరుగుపడతాయనే స్నేహితుల తప్పుడు మాటల ప్రభావంతో మంజును పెళ్లాడటానికి నిరాకరిస్తాడు కేశవ చంద్ర రమావత్. దీంతో మామ భీమ్లానాయక్ (మైమ్ మధు) ఆగ్రహానికి గురవుతాడు. ఈలోగా తండాలో ఉండే బాగా డబ్బున్న ఆసామి కూతురుతో కేశవ చంద్ర సంబంధం కుదుర్చుకుంటాడు. అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలోనే తాను పెళ్లి చేసుకుంటానని, హైదరాబాద్‌కు వెళ్లి ఆయన్ని కలుసుకొని ఒప్పిస్తాననే లక్ష్యంతో కేశవ చంద్ర రమావత్ హైదరాబాద్‌కు చేరుకుంటాడు. అక్కడ అతనికి ఎలాంటి కష్టాలు ఎదురయ్యాయి? రింగ్ రోడ్డు వల్ల తన ఊరి ఉనికే ప్రశ్నార్థమైన తరుణంలో ఆ సమస్య పరిష్కారానికి కేశవ చంద్ర రమావత్ ఏం చేశాడు? కుటుంబానికి మాటిచ్చిన విధంగానే కేసీఆర్‌ను తన ఊరికి తీసుకురాగలిగాడా? చివరకు కేశవ చంద్ర రమావత్ ఎవరితో కలిసి పెళ్లిపీటలెక్కాడు? అనే ఆసక్తికరమైన ప్రశ్నలకు సమాధానంగా సినిమా కథ నడుస్తుంది.




# భయపెట్టించేందుకు వస్తోన్న శబ్ధం..

**ఆదిపినిశెట్టి థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్..!**

తెలుగు, తమిళంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న యాక్టర్లలో ఒకరు ఆది పినిశెట్టి ఈ టాలెంటెడ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా శబ్దం వైశాలి ఫేం అరివజగన్ వెంకటాచలం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ క్యూరియాసిటీ పెంచేస్తుంది. చాలా రోజుల తర్వాత విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 28న విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. భయం శబ్దం భయపెట్టించేందుకు వస్తోంది.. అంటూ లాంచ్ చేసిన లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీలో అలనాటి అందాల తార లైలా కీలక పాత్రలో నటిస్తుండగా.. సిమ్రన్, లక్ష్మీ మీనన్, రెడిన్ కింగ్ స్లే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 7జీ ఫిలిమ్స్, అల్ఫా ఫ్రేమ్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకి ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నాడు. వైశాలి తర్వాత ఆది పినిశెట్టి, అరివజగన్ వెంకటాచలం కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది.




# రూ.1700 కోట్లు..

**'బాహుబలి 2' రికార్డుకి దగ్గరైన 'పుష్ప 2 ది రూల్'**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. కేవలం బాలీవుడ్‌లోనే రూ.700 కోట్లకు పైగా రాబట్టిన ఈ చిత్రం హిందీలో అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం మరో రికార్డును నమోదు చేసింది. ఈ చిత్రం కేవలం 21 రోజుల్లోనే రూ.1705 కోట్ల వసుళ్లను రాబట్టి రూ.2000 కోట్ల దిశగా దూసుకువెళుతుంది. అయితే ఇదే క్రేజ్ మరికొన్ని రోజులు ఉంటే ప్రభాస్ బాహుబలి 2 మీద ఉన్న అత్యధిక కలెక్షన్ల రికార్డును కూడా ఈ సినిమా చెరిపివేయనున్నట్లు తెలుస్తుంది. బాహుబలి 2 చిత్రం రూ.1800 కోట్ల వసూళ్లను సాధించి రెండో స్థానంలో ఉంది. దీనికంటే ముందు రూ.2300 కోట్లతో దంగల్ ఉంది. అయితే పుష్ప బాహుబలి 2 ని బీట్ చేయాలి అంటే పుష్ప 2 ఇంకో రూ.100 కోట్ల కలెక్షన్స్ రాబట్టాలి. ఇప్పటికే ఈ సినిమా ఆన్‌లైన్‌లో లీక్ అవ్వడంతో మూవీ కలెక్షన్లపై భారీ ఎఫెక్ట్ పడింది. దీంతో ఈ రికార్డును కొడుతుందా లేదా అనేది చూడాలి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com